
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

لَقَدْ كَانَ لَكُمْ فِي رَسُوْلِ اللّٰهِ اُسْوَةٌ حَسَنَةٌ

# ఆదర్శమూర్తి ముహమ్మద్ (స) వారి కొన్ని జీవిత ఘట్టాలు



తెలుగు అనువాదకులు :

**అబుబకర్ & అబుసాజిద (బహదుర్)**

# విషయసూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | జియారత్ (దర్శనం) | 6 |
| 2. | సఫర్ (ప్రయాణం) | 8 |
| 3. | ముహమ్మద్ (స) వర్ణన | 10 |
| 4. | మాటతీరు | 11 |
| 5. | ఇంటివారితో మెలిగేతీరు | 12 |
| 6. | బంధువులతో వ్యవహరించే సరళి గురించి | 14 |
| 7. | ఇంటిలో ఎలా ఉండేవారు | 16 |
| 8. | జీవనసరళి | 18 |
| 9. | దాంపత్య జీవితం | 21 |
| 10. | భార్యలు | 23 |
| 11. | కుమార్తెలు | 28 |
| 12. | నిదురించే విధానం | 31 |
| 13. | తహజ్జుద్ నమాజు | 33 |
| 14. | నమాజు ఫజర్ తరువాత | 35 |
| 15. | చాష్త్ నమాజు | 36 |
| 16. | నఫీల్ నమాజులను ఇంటివద్దనే | 36 |
| 17. | పేదరికంలో ఆచరణా విధానం | 37 |
| 18. | వినయవిధేయతలు | 38 |
| 19. | సేవకులతో వ్యవహరించే తీరు | 41 |
| 20. | అతిథి మరియు బహుమతి | 42 |
| 21. | పిల్లలపట్ల మహా ప్రవక్త తీరు | 45 |
| 22. | వీరత్వము, సహనశీలత, క్షమాగుణం | 48 |
| 23. | మహా ప్రవక్త (స) వారి భోజనం | 52 |
| 24. | ఇతరులతో మెలిగేతీరు | 54 |
| 25. | ధ్యానం (జికిర్) | 56 |
| 26. | ఇరుగుపొరుగువారితో | 57 |
| 27. | వ్యవహార శైలి | 57 |
| 28. | బాధ్యతానిర్వాహణ | 58 |
| 29. | సహనం | 59 |
| 30. | మహా ప్రవక్త (స) వారు చదివే కొన్ని దు“ఆ”లు. | 61 |
| 31. | చివరి పలుకులు | 62 |

# ముందుమాట

بسم اللہ الرحمن الرحیم

**ان الحمد لله نحمده ونستعينه ، من يهده الله فلا مضل له ، و من يضلل فلاهادى له ، واشهد ان لا اله الاالله وحده لا شريک له ، واشهد ان محمدا عبده ورسوله۔اما بعد:**

**فان خيرالحديث کتاب الله وخيرالهدى هدى محمدﷺ وشرالامورمحدثاتها ، و کل بدعةضلاله۔**

**ప్రియ పాఠకులారా!**

అల్లాహ్ దయవల్ల ఈ పుస్తకం ఉర్దూలో అబ్దుల్ మలిక్ గారు వ్రాసిన పుస్తకం తెలుగు పాఠకులకు అందించే భాగ్యాన్ని జమియతే షుబ్బాన్ అహ్లేహదీస్, విశాఖపట్నం వారికి కలిగింది. ఎందుకనగా అనేక పుస్తకాలను తెలుగులో అనువదిస్తూ ముద్రిస్తున్న తరుణంలో మా పుస్తకాలను చదివి, వాటిలో ఉన్న విషయాలు మరియు వాటిలో పొందుపరుస్తున్న ఖుర్ఆన్ మరియు హదీసుల ఆధారాల మూలంగానే మా పుస్తకాలను ప్రజలు ఆదరిస్తూ వస్తున్నారు. దాని కారణంగానే మా యొక్క స్నేహితుడైన జనాబ్ నజీర్ గారు రంగారెడ్డి జిల్లా వాస్తవ్యులు ఈ పుస్తకాన్ని తెలుగులో అనువదించుటకు మాకు అవకాశం కలిగించారు. మరికొన్ని ఖుర్ఆన్ మరియు హదీసుల ఆధారాలను జతపరచి దీనికి వాస్తవ్యకతను పెంపొందించే అవకాశం కూడా కలిగిందనే విషయాన్ని చదివినవారే గ్రహించగలరు. ఈ పుస్తకము అనువాదమునకు, ముద్రించుటకు సహకరించిన వారందరికీ అల్లాహ్ సుబహానహూవతఆలా ఇహ పరలోకాల సాఫల్య భాగ్యాన్ని ప్రసాదించు గాక! ఆమీన్

ఇట్లు

**బహదూర్**

డో.నెం. 28-29-1,
ముస్లిమ్స్ కణితి RH కోలనీ,
వడ్లపూడి, విశాఖపట్నం-46.

✆ 9848067793
9951452322

డో.నెం. 24-63-2C
అబూసరంగ్ వీధి (కోట వీధి),
విశాఖపట్నం-01.

## బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీమ్

సమస్త స్తోత్రములు సృష్టికర్త అయిన అల్లాహ్ సుబహానహూవతఆలా కొరకై ఉన్నవి. ఆయనే ముహమ్మద్ (స) ద్వారా సర్వ మానవాళికి సన్మార్గం చూపేందుకు ఇస్లాం (సత్యధర్మాన్ని) ఇచ్చి పంపాడు.

దరూద్ సలాములు ముహమ్మద్ (స) వారిపై కురియుగాక!

నేడు ఇస్లాం సమాజంలోని చాలామంది మహాప్రవక్త ముహమ్మద్ (స) వారి పట్ల అతిగా ప్రవర్తిస్తున్నారు. ఆయనను ప్రవక్త స్థానం నుండి దేవుని స్థానంలో కొందరు నిలబెడితే మరికొందరు ఆయన ఆచరణలను, ఆయన తెచ్చిన ధర్మాన్ని విస్మరిస్తున్నారు. ఇందుకు కారణం చాలామందికి ముహమ్మద్ (స) వారి జీవన విధానం పట్ల, ఇస్లాం ధర్మం పట్ల సరైన అవగాహన లేకపోవడమే. ముహమ్మద్ (స) గారి రోజువారీ కొన్ని ఘట్టాలు సులభమైన రీతిలో మీముందు ఉంచే ప్రయత్నంలో భాగమే ఈ చిరు పుస్తకము.

ముందుగా ముహమ్మద్ (స) వారి గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం.

1. మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు కూడా ఓ మానవమాత్రులే కాని ఆయన సమస్త సృష్టిలో అత్యుత్తములు.

2. ఆయన స్వర్ణ ఛాయ కలిగినవారు. ప్రకాశవంతమైన ఓ మచ్చ ఆయన వీపుపై ఉండేది. ఇది అల్లాహ్ ఆయన తను పంపిన ప్రవక్త అని గుర్తించుట కొరకు ఏర్పర్చిన మచ్చ అది.

3. అల్లాహ్ తన నామముతో పాటు ప్రవక్త ముహమ్మద్ (స) వారి నామము కూడా జత పరుచుకున్నాడు. ఇందుకు ఉదా: నమాజు కొరకు మౌజన్ ఇచ్చే అజాన్‌లో అష్హదు అన్ లాయిలాహ ఇల్లల్లాహ్ తరువాత అష్హదు అన్న ముహమ్మదుర్ రసూలుల్లాహ్ అనడమే.

మహాప్రవక్త ముహమ్మద్ (స.అ.స.) ఇలా అన్నారు.

నా సోదరులను చూడాలన్నది నా కోరిక. అది విన్న సహబాలు ఓ మహాప్రవక్త (స) మేము మీ సోదరులమే కాదా అన్నారు. మీరు నా సహచరులు (సహబాలు), నా సోదరులు వారిలో ఉన్నారు. వారు ఇంకా ఈ ప్రపంచములోకి రాలేదు. ఓ ప్రవక్త (స) వారు ఇంకా ఈ ప్రపంచంలోకి రానేలేదా? వారిని మీరు ఎలా గుర్తు పడతారు? అని ప్రశ్నించారు. అది విన్న ప్రవక్త (స) ఇలా ప్రశ్నించారు మీలో ఎవరి వద్ద అయిన తెలుపు రంగు నుదురు, కాళ్ళకు చేతులకు తెలుపు రంగు కల్గిన గుర్రం ఉన్నది అనుకోండి. అది పూర్తిగా నల్లరంగు గల గుర్రాల మధ్యలో ఉంటే మీ గుర్రాన్ని మీరు గుర్తించలేరా? అందుకు సహబాలు అన్నారు. ఓ తప్పకుండా గుర్తించగలము అన్నారు. అప్పుడు ముహమ్మద్ (స) వారు ఇలా అన్నారు. అలాగే వారు నమాజు కోసం వజూ చేస్తు ఉండడం వలన ఆ (ప్రళయం) రోజు వారి ముఖాలు చేతులు కాళ్ళు మెరుస్తూ కాంతివంతముగా ఉంటాయి. నేను హౌజే కౌసర్ (స్వర్గపు నీరు) వద్ద ముందుగా వెళ్ళి ముందుగా వేచి ఉంటాను. (ముస్లిం)

అల్లాహ్‌తో దు"ఆ" చేయుచున్నాము. అల్లాహ్ మనలందరిని కూడా హౌజే కౌసర్ పొందే భాగ్యాన్ని కలిగించుగాక! అల్లాహ్ మనందరికి శాశ్వత స్వర్గ వనాలలో స్థానాన్ని కల్గించుగాక!

మరియు ముహమ్మద్ (సల్లం) పై శతకోటి దరూద్‌లు (సలాములు). కురియు గాక!

**అబ్దుల్ మలిక్ అల్ ఖాసిమ్**

---

**గమనిక :**
- (స) ఉన్నచోట సల్లెల్లాహు అలైహివ సల్లమ్ అని చదువవలెను.
- (రజి) లేక (ర) ఉన్నచోట రజియల్లాహుతఆలాఅన్‌హూ అని చదువలెను.
- స్త్రీ కైతే (రజి.అ) రజియాల్లాహుతఆలాఅన్‌హా అని చదువవలెను.

# సంక్షిప్తంగా ముహమ్మద్ (స) గురించి

క్రీ॥శ॥ 571వ సంవత్సరంలో అబ్దుల్లా మరియు ఆమినా దంపతులకు మక్కా నగరంలో జన్మించిరి. ఆయన కనులు తెరువక ముందే నాన్న గారు పరమపదించిరి. తాతగారి సంరక్షణలోనే తల్లి, కుమారుడు ఉన్నారు. ప్రవక్త (స) వారి 6వ, 8వ ప్రాయాలలో తల్లి, తాత గారివురూ పరలోకానికి చేరారు. తన చిన్నాన (అబూతాలిబ్) సంరక్షణలో గారాభంగా పెరిగారు, వ్యాపార లక్షణాలు అలవర్చుకున్నారు. సాంఐబ్ బిన్ అబుసాహిబ్‌తో కలసి వ్యాపారం చేశారు. అతని నిజాయితీ, వాగ్ధాన పాలనా, వ్యాపార మెళకువలు మరియు సమయస్ఫూర్తిలకు ముగ్ధురాలై ఖతీజా (రజి.అ) అను బట్టల వ్యాపార స్త్రీ ముహమ్మద్ (స) కు తన 40వ యేట వివాహం చేసుకున్నారు. అప్పటికి ముహమ్మద్ (స) వారు 25వ యేటలోనికి అడుగిడిరి. ఈ దంపతులకు 5 గురు సంతానం కలిగారు. వారిలో ఇద్దరు మగ పిల్లలు శైశవ దశలోనే  చనిపోయారు.

మక్కావాసుల అక్రమాల చేష్ఠలు, దైవ ధిక్కారణ పనులు, విగ్రహారాధన, దైవం పేరిట చేసే నగ్న ప్రదక్షిణాలు ముహమ్మద్ (స) ను ఆలోచింపచేశాయి. అందుచే ఏకాంతంగా హిరా అనే గుహలో గడిపేవారు. ఈ సమయంలోనే జిబ్రయిల్ అనే దైవధూత మొట్టమొదటిసారిగా “నిన్ను అల్లాహ్ ప్రవక్తగా ఎన్నుకొన్నాడు” అనే విషయాన్ని తెలియపర్చారు. అప్పటికి ముహమ్మద్ (స) వారి వయస్సు 40 సం॥లు. 13 సం॥లు మక్కాలో ఏక దైవారాధన గురించి ప్రచారం చేసిననూ వారు పూర్తి సహకారం అందించకపోగా నిలువరించసాగారు. ఈ సమయంలో మదీనావాసుల  ఆహ్వానం మేరకు మక్కానుండి మదీనాకు వలసపోయారు. ఇక్కడి నుండే ఇస్లాం ఊపందుకున్నది. చివరకు తన 63వ యేట తనువుచాలించిరి.

# జియారత్ (దర్శనం)

జియారత్ అనగా దర్శనం అని అర్థం. గడచిన కాలంనాటి విషయాలు, విశేషాలు తెలుసుకునేందుకు ప్రయత్నించాలి.

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారి ఇంటిని దర్శించాలి ఎలా అంటే ఆయన జీవిత విధానాన్ని తెలుసుకోవాలి. మహా ప్రవక్త (స) వారు ఇంటిలో ఎలా ఉండేవారో ఆయన గారి పద్ధతులు విధానాలు ఆచరణలు తెలుసుకొని వాటికి అనుగుణంగా మన జీవితాన్ని సవరించుకోవాలి. ఆయనపై విశ్వాసం ఉంచిన ప్రతీ ముస్లిం, ప్రవక్త (స) వారి విధానమును గౌరవించాలి. దానికి అనుగుణంగా నడుచుకోవాలి. ప్రవక్త (సల్లం) వారు! ఏ ఏవిషయాలలో దూరంగా ఉండమని ఆదేశించారో వాటి నుండి దూరంగా ఉండాలి. ముహమ్మద్ (స) వారు తెచ్చిన ఇస్లాం ధర్మాన్ని అనుసరిస్తూ మన విశ్వాసాన్ని ఋజువు చేసుకోవాలి. అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఇలా ఉపదేశించాడు. తన ప్రేమను పొందాలంటే ముహమ్మద్ (స) వారిని అనుసరించాలి, ఎందుకంటే ఆయన జీవితం మీకు ఓ నమూనా వంటిది.

(ఓ ప్రవక్తా) వారికి చెప్పు! "మీకు నిజంగానే అల్లాహ్ పట్ల ప్రేమే ఉంటే మీరు నన్ను అనుసరించండి. తత్ఫలితంగా అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు. మీ పాపాలను మన్నిస్తాడు. ఆయన అమితంగా క్షమించే వాడు. అపారంగా కనికరించేవాడు.

(ఖుర్ఆన్ 3వ సూర అలి ఇమ్రాన్, 31వ వాక్యం)

నిశ్చయంగా దైవప్రవక్తలో మీ కొరకు అత్యుత్తమ ఆదర్శం ఉంది. అల్లాహ్ పట్ల, అంతిమ దినంపట్ల ఆశ కలిగి ఉండి అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించే ప్రతి ఒక్కరి కొరకు.

(ఖుర్ఆన్ 33వ సూర అహ్‌జాబ్, 21వ వాక్యం)

అల్లాహుతఆలా ప్రవక్త (సల్లం) వారి విధానాన్ని అనుసరించాలని ఖుర్ఆన్‌లో రమారమి 50 మార్లు ప్రస్తావించాడు. ఎందుకంటే ముస్లింల యొక్క పరలోక విజయం ప్రవక్త ముహమ్మద్ (స) వారి విధానాన్ని

అనుసరించడంలోనే ఉంది. కొన్ని నియమ, నిబంధనలు తెలిపిన తరువాత అల్లాహ్ ఇలా ప్రబోధించాడు.

*.... ఇవి అల్లాహ్ నిర్ధారించిన హద్దులు. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స) కు విధేయత చూపేవారికి అల్లాహ్, క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశం కల్పిస్తాడు. వాటిలో వారు కలకాలం ఉంటారు. గొప్ప విజయం అంటే ఇదే.*

*ఎవడు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స) యెడల అవిధేయుడై, ఆయన నిర్ధారించిన హద్దులను మీరిపోతాడో వాడ్ని ఆయన నరకాగ్నిలో పడవేస్తాడు. వాడందులో ఎల్లకాలం పడి ఉంటాడు. అవమానకరమైన శిక్ష అలాంటి వారికోసమే ఉంది.*

*(ఖుర్‌ఆన్ 4వ సూర అన్ నిసా 13,14వ వాక్యం)*

మహా ప్రవక్త ముహమ్మద్ (స) పై ప్రేమాభిమానాలను ముస్లింల యొక్క విశ్వాసపు కొలమానంగా పేర్కొన్నారు. ఏ వ్యక్తిలో అయితే (ఈ ప్రపంచంలో) అన్నింటికన్నా అల్లాహ్ మరియు ముహమ్మద్ (స) వారిపై ప్రేమ హృదయంలో నిండిఉందో, వారు విశ్వాసం యొక్క మాధుర్యాన్ని పొందారు. (బుఖారి-1, హదీస్ 16, పేజి 194)

ప్రవక్త (స.అ.స.) వారు ఇలా వివరించారు. ఎవరిచేతిలో అయితే నా ప్రాణముందో ఆయన సాక్షిగా చెబుతున్నాను. మీలో ఏ వ్యక్తికైనా తమ తల్లిదండ్రుల కన్నా, ఆలు బిడ్డలకన్నా, సర్వమానవులకన్నా నేను ప్రియతరం కానంతరవరకు సంపూర్ణ విశ్వాసి కాజాలడు.

(బుఖారి-1, హదీస్ 15, పేజి 193)

అందుచేతనే మనం ముహమ్మద్ (స) వారి యొక్క జీవన విధానాన్ని తప్పక తెలుసుకొని దానికి అనుగుణంగా మన జీవన విధానాన్ని సాగించాలి.

# సఫర్ (ప్రయాణం)

మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారి జీవన విధానంలో ప్రయాణ విషయాలలో ఎన్నో ఆశక్తికర విషయాలు, ఆచరణాత్మక విషయాలు, నీతి నియమాలు మరెన్నో నేర్చుకోవడానికి లభిస్తాయి. పుణ్యాన్ని ఆశించి దర్శించదగ్గ పుణ్యక్షేత్రాలు(మస్జిద్‌లు) మూడు మాత్రమే. అవి 1. మస్జిద్ నబవి 2. మస్జిదుల్‌హరామ్ 3. మస్జిదుల్ అఖ్సా. పుణ్యఫలాన్ని ఆశించి ఈ మూడు మస్జిదులను తప్ప ఇతర ప్రదేశాలను దర్శించకండి అని మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారు ఆదేశించారు.

(బుఖారి-2, హదీస్ 1189, పేజి 281)

ఇలా కాకుండా చాలామంది ముస్లిం సోదరసోదరీమణులు మహా పురుషుల సమాధులను దర్శించడానికి వెళుతుంటారు. ఇది ఇస్లాంలో ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు. (బిద్‌అత్)

దైవప్రవక్త మీకు ఇచ్చిన దానిని (సంతోషంగా) పుచ్చుకోండి. ఆయన ఏ విషయం నుండైనా మిమ్మల్ని వారిస్తే దాన్ని వదలిపెట్టండి

(ఖుర్‌ఆన్ 59వ సూర, అల్‌హషర్, 7వ వాక్యం)

కాబట్టి మనం చేసే ప్రతి పనిలోను మహాప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారి యొక్క ఆమోదం ఉండాలన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

ఉమర్‌బిన్ ఖత్తాబ్ (రజి) వారు తన హయాంలో ఆ వృక్షాన్ని నరికివేయించారు. ఏ వృక్షం క్రింద అయితే మహాప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారు తన 1400 మంది సహచరుల చేత తన చేతిమీద వారి చేయి వేయించి ప్రమాణం చేయించారో ఈ ప్రమాణం గురించి ఖుర్‌ఆన్‌లో కూడా చెప్పబడింది. అందుచేత సహాబీలు ఆ మార్గం గుండా ప్రయాణించినప్పుడు అక్కడ సేదదీరడం, నఫిల్ నమాజు చేయడం ప్రారంభించారు. ఇది రానురాను ఈ వృక్షంనకు ప్రాముఖ్యత ఎక్కువ ఇచ్చి చివరకు దానినే ఎక్కడ ఆరాధిస్తారో అన్న భయంతో ఉమర్ (రజి) వారు ఆ వృక్షాన్నే నరికించివేశారు. (బుఖారి / ముస్లిం)

ఇలాంటి విషయమే మరొకటి చూద్దాం. ఇస్లాం ధర్మాన్ని సూచించే గ్రంథం ఖుర్‌ఆన్ ఈ దివ్య గ్రంథం యొక్క మొట్టమొదటి వచనములు (గారే హిరా) హిరా కొండ గుహలో అవతరించాయి. మహాప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారు ఖుర్‌ఆన్ అవతరణకు ముందు నుండి ఈ గుహలో కూర్చుని అల్లాహ్‌ను స్మరించేవారు ఇలాంటి సమయంలోనే దివ్య ఖుర్‌ఆన్ వచనములు అవతరించాయి. అయినా ఆ గుహకు ఇస్లాంలో ఎలాంటి ప్రత్యేకత లేదు. అది ఎలా చెప్పగలమంటే ముహమ్మద్ (స) వారు గాని ఆయన అనుచరులుగాని ఈ ప్రాంతాన్ని ఓ పుణ్య స్థలంగా భావించి దాన్ని దర్శించలేదు. ముహమ్మద్ (సల్లం) వారు మొదటి వహి (దైవవాణి) అవతరించిన ప్రదేశమని అక్కడవెళితే పుణ్యం లభిస్తుందని పేర్కొనలేదు. ఆయన మక్కాలో రమారమి 10 సం॥లపైనే ఉన్నారు. ఆ ప్రదేశాన్ని పుణ్యం కోసం సందర్శించలేదు. ఆ తరువాత మక్కాను జయించిన పిదప ఆయన (సల్లం) 20 రోజులు మక్కా పట్టణంలో ఉన్నా ఈ ప్రాంతాన్ని సందర్శించలేదు. (మజ్‌మూఅల్‌ఫతావా 27/251)

ఇక మనము మదీనా గురించి చెప్పుకుందాం. ఇక్కడగల ఉహద్ కొండ గురించి ముహమ్మద్ (స) ఇలా అన్నారు. ఈ కొండ నన్ను కోరుకుంటుంది నేను దీనిని అభిమానిస్తున్నాను. (అలాంటి కొండను కూడా పుణ్యక్షేత్రంగా భావించలేదు.) (బుఖారి & ముస్లిం)

మనము ముహమ్మద్ (స) వారి ఇంటి గురించి తెలుసు కుందాము ఆయనది ఓ చిన్న ఇల్లు సాధారణమైన పడక ఎలాంటి ఆర్భాటం అట్టహాసం ఉండేది కాదు. మహా ప్రవక్త ఇహలోక సుఖాలపట్ల ఎలాంటి శ్రద్ధ వహించే వారు కాదు. వీటిని తాత్కాలిక భోగభాగ్యాలుగానే భావించేవారు. ఆయన నమాజు (దైవారాధన) మాత్రమే ఆయన కళ్ళకు చల్లదనాన్ని ఇచ్చేది అనేవారు. (నసాయి)

ముహమ్మద్ (స) వారు ఇహలోకం గురించి ఇలా అనేవారు.

నాకు ఈ ఇహలోకానికి సంబంధం ఎలాంటిదంటే ఓ బాటసారి తన ప్రయాణంలో ఎండ వేడికి తాళలేక ఓ చెట్టునీడన అలసట

తీర్చుకోవడానికి ఓ గంట విశ్రాంతి తీసుకుంటాడు, తరువాత తన ప్రయాణం మరలా కొనసాగిస్తాడు. అలాంటిదే నా ఇహలోక జీవితం. (తిర్మిజి)

అలానే ముహమ్మద్ (స) నివాస ప్రాంతం గమనించినట్లైతే ప్రవక్త (స) వారి ఇంటి ముందు ఆయన నడిచే వీధులు ఖర్జూరపు చెట్లు, ధూళి, మట్టి రాళ్ళ గుట్టలతో నిండి ఉండేవి. ఆయనగారి సతీమణుల గుడిసేలు ఖర్జూరపు ఆకులతో నేయబడి ఉండేవి. (ట్రైటిల్ పేజి గమనించగలరు)

హసన్ (రజి) వారు ఇలా తెలియజేశారు. ఉస్మాన్ గని (రజి) వారి పాలనా సమయంలో వారు ప్రవక్త (స) వారి ఇళ్ళకువెళితే వారి గుడిసెలు క్రిందకు వంగి ఉండుటవలన లోనికి వెళ్ళడానికి కష్టపడవలసి వచ్చేది. ఇలాంటి ఇబ్బందిగల జీవితం గడుపుతున్నప్పటికి వారిలో దైవం పై విశ్వాసం ప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారి ఆజ్ఞలపట్ల ఎంతో ప్రగాఢమైన విశ్వాసం విశాలమైన ధృకృధం ఉండేది.

## ముహమ్మద్ (స) వర్ణన

మనము ముహమ్మద్ (స) గురించి తెలుసుకుందాం. ఎవరికైతే ఆయనను చూసే భాగ్యం లభించిందో ఏ చెవులకైతే ముహమ్మద్ (స) వారి బోధనవినే భాగ్యం కల్గిందో వారి మాటల ద్వారా మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారి జీవన విధానం ఎలా ఉండేదో, ఆయన రూపం ఎలా ఉండేదో తెలుసుకుందాం.

బరా బిన్ ఆజిబ్ (రజి) వారు ఈ విధంగా ఉల్లేఖిస్తున్నారు. ముహమ్మద్ (సల్లం) వారి ముఖారవిందం అందరికంటే చాలా అందంగా ఆకర్షణీయంగా ఉండేది మరియు ఆయన గారి నడవడిక ఎంతో హుందాగా ఉండేది. ముహమ్మద్ (సల్లం) వారు అంత పొడవూ కాదు అంత పొట్టీ కాదు మధ్యస్తంగా ఉండేవారు.

(బుఖారి-5, హదీస్ 3549, పేజి 62)

ముహమ్మద్ (స) వారి జుట్టు తన చెవుల అంచుల వరకు వ్రేలాడేలా ఉంచేవారు. ముహమ్మద్ (స) అంత అందమైన వ్యక్తిని నేను ఏనాడూ చూడలేదు. (బుఖారి-5, హదీస్ 3551, పేజి 63)

అబూఇస్‌హాఖ్ సబిఈ ఉల్లేఖిస్తున్నారు. ఓసారి బరాబిన్ ఆజిజ్ (రజి) వారితో ఓ వ్యక్తి ముహమ్మద్ (స) వారి ముఖము ఖడ్గంలా ఉంటుందా? అని అడిగాడు. అందుకు ఆయన బదులుగా ఇలా అన్నారు. లేదు ముహమ్మద్ (స) వారి ముఖము చంద్ర బింబంలా ఉంటుంది అన్నారు. (బుఖారి-5, హదీస్ 3552, పేజి 63)

అనస్ (రజి) వారు ఇలా తెలియజేశారు. మహాప్రవక్త ముహమ్మద్ (స) వారి చేతులంత మెత్తటి, మృదువైన వస్తువు దేనినీ నేను తాకలేదు. అది పట్టు వస్త్రమైన దూదిలా ఉంది. అదే విధంగా ముహమ్మద్ (స) వారి దేహం నుండి వెలువడినంత సువాసన మరెక్కడ ఆస్వాదించలేదు. (బుఖారి-5, హదీస్ 3561, పేజి 67)

మహాప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారి సిగ్గుపడే విధానం

అబుసయీద్ ఖుదిరి (రజి) వారు ప్రవక్త ముహమ్మద్ (స) వారు మొహమాటపడే విధానం ఇలా వివరించారు. ఓ పరదాలో ఉండే కన్య (యుక్త వయస్సులో ఉండే ఆడపిల్ల) కంటే ఎక్కువ సిగ్గు పడేవారు. ముహమ్మద్ (స) కు ఇష్టంలేని సంఘటన గాని చూస్తే ఆయన ముఖాన్ని బట్టి ఎంతలా సిగ్గుపడే మనస్తత్వమో అర్థం అయ్యేది.
(బుఖారి-5, హదీస్ 3562, పేజి 67)

## ముహమ్మద్ (స) వారి మాటతీరు

ఇప్పటివరకు ముహమ్మద్ (సల్లం) వారి రూపం గురించి తెలుసు కున్నాము. మిగిలిన విషయంలోకి వెళితే ఆయనగారు మాట్లాడే విధానం, మాటలలోని మాధుర్యం, మృదుత్వం, తియ్యదనం, సమయస్ఫూర్తి జనులను ఎంతగానో ఆకట్టుకునేవి.

అయిషా (రజి.అ) వారు ఇలా తెలియజేశారు. అల్లాహ్ యొక్క ప్రవక్త (స) వారు మీలా కాకుండా ఖచ్చితంగా స్పష్టంగా మాట్లాడేవారు ఒక్కొక్కమాట ఆగి ఆగి స్పష్టంగా పలికేవారు. ముహమ్మద్ (స) వారి

మాటలను వినడానికి కూర్చునే ప్రతివారు ఆయన పలికే ప్రతి విషయం స్పష్టంగా అర్థం చేసుకునేవారు. (అబూదావూద్-3, పేజి 721 & తిర్మిజి)

అనస్ బిన్ మాలిక్ (రజి) వారు ఇలా తెలియజేశారు. ముహమ్మద్ (సల్లం) వారు ప్రతిమాటను మూడేసిమార్లు పలికేవారు. ఎందుకంటే ఆయన చెప్పిన ప్రతిమాట అందరికి స్పష్టంగా అర్థం అవ్వాలని. (బుఖారి)

ముహమ్మద్ (స) వారు జనులతో మృదువుగా వ్యవహరించే వారు. వారిని చూసి చాలామంది భయపడేవారు. వారి భయాన్ని దూరం చేయడానికి వారితో కలుపుగోలుగా ఉండేవారు.

అబ్దుల్లాబిన్ మసూద్ (రజి) ఈవిధంగా ఉల్లేఖించారు. ముహమ్మద్ (స) వారి వద్దకు ఒక వ్యక్తి వచ్చి ఏదో చెప్పబోయి భయంతో కంపించసాగాడు. మహాప్రవక్త (స) ఆయనతో నిన్ను నీవు నిగ్రహించుకో నేను ఏ రాజును కాను. నేను ఎండిన మాంసం తినే సాధారణ మనిషిని అలానే ఓ స్త్రీ కుమారుడ్ని అన్నారు. (ఇబ్నెమాజా)

## ఇంటివారితో మెలిగేతీరు

ఇప్పుడు మనము మహాప్రవక్త ముహమ్మద్ (స) వారి ఇంటి గురించి చెప్పుకుందాం. ఆ మహాత్ముని ఇల్లు ఎలా ఉండేది నేడు మన ఇల్లు ఎలా ఉన్నాయి అనేది మనకు తెలుస్తుంది. ప్రవక్త వారి ఇంటి గోడలకు ఎలాంటి చిత్రపటాలు ఉండేవి కావు. ముహమ్మద్ (స) వారు ఇలా తెలియజేశారు.

ప్రాణుల చిత్రపటాలు, కుక్కలు ఉన్న ఇళ్ళలోకి కరుణ కురిపించే దైవదూతలు ప్రవేశించరు. (బుఖారి-7, హదీస్ 5949, పేజి 406)

ఇక ముహమ్మద్ (స) వారి ఇంటిలోని సామాగ్రి గురించి చూద్దాం.

సాబిత్ (రజి) వారు ఈవిధంగా ఉల్లేఖించారు. అనస్‌బిన్ మాలిక్ (రజి) వారు చెక్కగొట్టానికి ఇనుప తీగలతో చుట్టిన పాత్రను చూపించి ఇది ముహమ్మద్ (స) వారు ఉపయోగించిన పాత్ర అన్నారు.
(బుఖారి-7, హదీస్ 5638, పేజి 255)

ఈ పాత్రలో మహాప్రవక్త (స) నీళ్లు, పాలు మరియు తేనే సేవించే వారు. (తిర్మిజి)

అనస్ బిన్ మాలిక్ (రజి) వారు ఉల్లేఖించారు. ముహమ్మద్ (స) వారు నీళ్ళు త్రాగేటప్పుడు మూడు పర్యాయాలు శ్వాస విడుస్తూ త్రాగేవారు. (బుఖారి-7, హదీస్ 5631, పేజి 251)

ముహమ్మద్ (స) వారు నీరు త్రాగేటప్పుడు పాత్రను ముఖము నుండి మూడుసార్లు దూరంగా జరిపి శ్వాస వదలి పీల్చేవారు.

ముహమ్మద్ (స) వారు నీళ్ళు త్రాగే పాత్రలో శ్వాస వదలటాన్ని మరియు అందులో నోటితో ఉదడాన్ని నిషేధించారు. (తిర్మిజి)

ఇక్కడ మరో విషయం చెప్పాలి. ముహమ్మద్ (స) వద్ద ఓ కవచం ఉండేది. దానిని ఆయన యుద్ధానికి వెళ్ళినప్పుడు దానిని వేసుకునే వారు. అది కూడా అయన అవసర నిమిత్తం. 8 లేక 9 కేజీలు మూడు సేర్లు గోధుమలకు బదులుగా ఆ కవచాన్ని తాకట్టు కూడా పెట్టారు. ఈ హదీసుని ఆయిషా (రజి.అ) వారు ఉల్లేఖించారు. (బుఖారి & ముస్లిం)

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు తమ భార్యలవద్ద అకస్మాత్తుగా వెళ్ళేవారు కాదు. ముందుగా వారికి తెలియజేసి వెళ్ళేవారు. ఇంటిలోకి ప్రవేశించేముందు సలాం చెప్పేవారు. (జాదుల్ మాద్ 2/381)

ముహమ్మద్ (స) వారు ఇలా అన్నారు. ఎవరైతే ఇస్లాం ధర్మాన్ని పొందారో మరియు ఒక దినానికి సరిపడా (భత్యం) తినడానికి సరుకులు ఉన్నాయో వారు భాగ్యవంతులే (తిర్మిజి)

మరో వివేకంతో కూడుకున్న హదీసును గమనించండి.

ముహమ్మద్ (స) ఇలా తెలియజేసారు. ఎవరైతే తన భార్య బిడ్డలతో ప్రశాంతంగా మరియు వారి వద్ద ఒకరోజుకు తినడానికి సరిపడా సరుకులు కలిగి ఉన్నట్లైతే అలాంటి వారికి ప్రపంచంలోని అన్ని వనరులు లభించినట్లే. (తిర్మిజి)

## బంధువులతో వ్యవహరించే సరళి

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు బంధువుల పట్ల వ్యవహరించే రీతి వర్ణనాతీతం. ఈ విషయాన్ని ముస్లింలే కాక మక్కాలోని అవిశ్వాసులు కొనియాడేవారు. మహా ప్రవక్త (స) వారు సత్యశీలులని, నిజాయితీపరుడని అనేవారు.

ఖదిజా (రజి) వారు ముహమ్మద్ (స) వారితో ఇలా అన్నారు. మీరు ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటారు మరియు సత్యాన్నే పలుకుతారు. (బుఖారి)

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు నిర్వహించిన విధుల గురించి చెప్పదగిన ఒక సంఘటన ముహమ్మద్ (స) వారికి ఏడు సం॥ల వయస్సులో ఈలోకం విడిచివెళ్ళిన తల్లి గురించి అబుహురైరా (రజి) వారు ఈ విధంగా ఉల్లేఖించారు.

ముహమ్మద్ (స) వారు తన తల్లిగారి సమాధి వద్దకు వెళ్ళి అక్కడ నిలుచుని ఏడుస్తున్న దృశ్యాన్ని చూసినవారు కంటతడి పెట్టుకున్నారు. ఆయన అక్కడ ఉన్నవారితో ఇలా అన్నారు "నా తల్లి గారి క్షమాభిక్ష కొరకు దు'ఆ' చేయుటకు" అల్లాహ్‌తో అనుమతి కోరగా దానికి నాకు అనుమతి లభించలేదు. మరలా నేను నా తల్లి సమాధిని దర్శించేందుకు అనుమతి కోరగా దానికి అంగీకారం లభించింది. కాబట్టి మీరు కూడా సమాధులను సందర్శించండి ఇలా చేయుట వలన మీకు మృత్యువు (చావు) గుర్తుకు వస్తుంది. (ముస్లిం)

అబుహురైరా (రజి) వారు ఈవిధంగా ఉల్లేఖించారు. ఖుర్ఆన్ యొక్క ఈ వచనము అవతరించినప్పుడు (వ అన్ జిర్ అషీ రతకల్ అఖ్‌రబీన్) (26:214)

అర్ధం : (భయపెట్టండి మీ దగ్గర బంధువులను) తన దగ్గర బంధువులైన ఖురైషు లందరిని ఓ చోటకు చేర్చి ప్రత్యేకంగా వారందరిని దేవుని శిక్ష గురించి వివరించి, హెచ్చరించారు.

ఈ సమయంలో ముహమ్మద్ (స) వారు తన బంధువర్గంలోని వారిని పేరు పేరునా పిలిచి హెచ్చరిక చేశారు. ఓ కఅబ్ పుత్రులారా! మిమ్మల్ని మీరు నరకాగ్ని నుండి కాపాడుకోండి. ఓ మరాబిన్ కలిబ్ సంతానమా! మీరు కూడా మిమ్మల్ని మీరు నరకాగ్ని నుండి కాపాడుకోండి. ఓ అబ్‌ద్ షమ్స్ కుమారులారా! మిమ్మల్ని మీరు నరకం నుండి రక్షించుకోండి. ఓ హాషిమ్ సంతానమా! ఓ అబ్దుల్ ముతలిబ్ కుమారులారా! మిమ్మల్ని మీరు నరకాగ్ని నుండి కాపాడుకోండి. ఓ ఫాతిమా నీవు కూడా నీ శరీరాన్ని నరకాగ్ని నుండి కాపాడుకో, ఎందుకంటే నేను మిమ్మల్ని దేవుని శిక్ష నుండి తప్పించే శక్తిలేనివాడ్ని ఇహలోకంలో మీకు సహకరించగలను గాని పరలోకంలో ఎలాంటి సహాయం చేయలేను.

(బుఖారి 4, హదీస్ 2453 పేజి 230 & ముస్లిం)

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు తన పిన తండ్రి (అబుతాలిబ్) ను ఇస్లాం ధర్మం గురించి భోదిస్తూ వుండే వారు అతని చివరి గడియలలో కూడా విడిచిపెట్టకుండా ఇస్లాం ధర్మాన్ని స్వీకరించమని బ్రతిమిలాడారు. ఇందుకు ఇస్లాం చరిత్రే సాక్షి.

అబుతాలిబ్ వారి చివర ఘడియలలో మహాప్రవక్త (స) వారు ఆయన వద్దకు వెళ్ళారు. అక్కడ అబుజహల్ మరియు అబ్దుల్లాబిన్ అబీ ఉమయ్యా కూడా ఉన్నారు. ప్రవక్త (స) వారి దగ్గరకు వెళ్ళి చాచా, ఒక్కసారి లాయిలాహ ఇల్లల్లాహ్ అనండి తీర్పుదినం నాడు దీనిని సాక్ష్యంగా చూపించుకుంటాను మిమ్మల్ని నరకాగ్ని నుండి రక్షించుకుంటాను అన్నారు. అక్కడే ఉన్న అబుజహల్ మరియు అబ్దుల్లాబిన్ అబిఉమయ్యా అడ్డుపడ్డారు. ఓ అబుతాలిబ్ ఏమిటి నీ తండ్రి అబ్దుల్ ముత్తలిబ్ మతాన్ని విడిచిపెడు తున్నావా? అని మళ్ళీ మళ్ళీ ప్రశ్నించసాగారు. చివరకు అబుతాలిబ్ ఇలా అన్నారు “నేను నా తండ్రి అయిన అబ్దుల్ ముత్తలిబ్ మతముపైనే మరణిస్తున్నాను అని చివరిసారిగా చెప్పి కన్నుమూసారు. అది విని ముహమ్మద్ (స) వారు ఇలా అన్నారు. నేను అల్లాహ్‌తో మీ క్షమాభిక్ష కోరవద్దని ఆజ్ఞ వచ్చేవరకు దు“ఆ” చేస్తూ ఉంటాను.

అల్లాహ్ తరుపునుండి ప్రవక్తకు మరియు మోమిన్‌లకు "ఓ వ్యక్తి ముష్‌రిక్ అని రూడి అయిన తరువాత ఆ వ్యక్తి నరకవాసునిగా నిర్ణయించ బడతాడని తెలిసిన తరువాత ఆ వ్యక్తికి క్షమాభిక్ష కోరుతూ దు"ఆ" చేయకండి (ఇన్నక లా తహ్‌దీ మన్ అహ్‌బబ్‌త) అతడు మీ దగ్గరి బంధువైనా సరే ఓ ప్రవక్త నీకు నచ్చినవారికి నీవు సన్మార్గములోనికి తీసుకొని రాలేవు" అనే హెచ్చరిక వచ్చింది.

(సూర 9:113, సూర 28:56) (బుఖారి-5, హదీస్ 3884, పేజి 262 & బుఖారి-2, హదీస్ 1360, పేజి 401)

## ఇంటిలో ఎలా ఉండేవారు?

మానవమాత్రుడైన వారు బయట ఎన్ని పెద్ద పెద్ద పదవులు వెలుగబెట్టినా ఇంటిలో తన బలహీనతలు బయటపడుతుంటాయి. ఇది తన యింటి వారికి ఇంటిలో పనివారికి తెలుస్తుంటాయి. అలాగే ఆ వ్యక్తి యొక్క వ్యక్తిత్వం మానవత్వం సేవాగుణం కూడ బయటవారి కన్నా ఇంటి వారే ఎక్కువ గుర్తించగలుగుతారు. ఎందుకంటే ఇంటి యజమాని ఇంటివారందరిపైన ఆధిపత్యం చెలాయించే హక్కు కలిగిఉంటాడు.

అయిషా (రజి.అ) వారిని కొందరు ముహమ్మద్ (స) వారు ఇంటిలో ఎలా ఉండేవారు అని ప్రశ్నించారు. అప్పుడు వారు ఇలా సమాధానం చెప్పారు. ఆయన ఓ సాధారణ వ్యక్తిలానే ఇంట్లో మసలేవారు. తన బట్టలు తనే సర్దుకునేవారు. మేకల నుండి పాలు పితికేవారు. మా పనులలో సహకరించేవారు అని అన్నారు. (తిర్మిజి)

ముహమ్మద్ (స) వారి కోసం అన్నీ వదులుకునివచ్చిన ఎందరో సహబీలు ఆయన ఏదికోరితే అది తెచ్చిపెట్టే సహచరులు ఉన్నప్పటికి ఆయన ఓ సాధారణ జీవితాన్నే గడిపేవారు. ఎన్నో రాత్రులు అర్ధాకలితో పడుకునేవారు. ఏనాడూ ఆర్భాటాలకు, అహంకారాలకు గొప్పలకు పోలేదు.

నౌమాన్‌బిన్‌బషీర్ (ర) మహాప్రవక్త (స) వారి గురించి చెబుతూ ఇలా అన్నారు. నేను ప్రవక్త (సల్లం) వారి వద్ద ఆకలి తీర్చుకునేందుకు కనీసం ఓ నాసిరకం కర్జూరం కూడా చూడలేదు.

ఆయిషా (రజి.అ) వారు ఇలా తెలియజేశారు. మా ఇళ్ళలో (అంటే మహా ప్రవక్త (స) భార్యల) నెలలు తరబడి పొయ్యి రాజేసేవారము కాదు. అలాంటి సమయాలలో కేవలం ఖర్జూరము మరియు నీళ్ళతో కాలం వెల్లబుచ్చేవారము (బుఖారి)

ఎంతపని ఉన్నా ముహమ్మద్ (స) వారు **హయ్యఅలస్సలాహ్ హయ్యఅలల్‌ఫలాహ్** అని విన్న వెంటనే తను చేస్తున్న పనిని అక్కడే వదలి నమాజుకు సిద్దమయ్యేవారు.

అస్వద్ బిన్ యజీద్ (రజి) వారు ఇలా తెలియజేశారు. నేను అయిషా (రజి)ను ముహమ్మద్ (స) వారు ఇంటిలో ఎలా ఉంటారు అని ప్రశ్నించాను. ఆమె ఇలా సమాధానం చెప్పారు మాకు సహకరించే వారు అజాఁ పిలుపు వినగానే నమాజునకు వెళ్ళేవారు.

ముహమ్మద్ (స) వారు ఎంతో దయా గుణం మరియు క్షమాగుణం కలిగినవారై ఉండి కూడా ఫర్జ్ నమాజ్ జమా ఆత్ తో చదవని వారి పట్ల కఠినంగా వ్యవహరించే వారు. “ఫర్జ్ నమాజు సమయంలో నమాజు చదివించే బాధ్యతను ఎవరికైన అప్పగించి నాతో పాటు కొందరిని వెంటపెట్టుకొని ఎవరైతే నమాజు చదవడానికి మస్జిద్ రాలేదో వారి ఇళ్ళకు నిప్పుపెట్యేయాలని ఉంది అన్నారు” (ముస్లిం)

ఈ మాట నమాజు యొక్క ప్రాముఖ్యతను వివరించడానికి చెప్పబడింది.

ఎవరైతే అజాఁ విన్న తరువాత జవాబు ఇవ్వలేదో (మస్జిద్‌కు వెళ్ళకుండా ఇంటిలోనే నమాజు చదివిన యెడల) అలాంటి నమాజు నిరుపయోగమైపోతుంది. ‘నిరుపయోగమయిపోవడం అంటే భయభక్తులు లేని నమాజు అవుతుందని అర్ధం.

# జీవన సరళి

మనిషి యొక్క విధానాలు సత్ప్రవర్తన, తెలివితేటలు, వారి మనస్తత్వమును బట్టి వారి గొప్పతనం, ప్రాముఖ్యత తెలుస్తుంది.

మహాప్రవక్త ముహమ్మద్ (స) వారి సత్ప్రవర్తన మరియు అలవాట్ల గురించి అయిషా (రజి.అ) వారికి తెలిసినంతగా ఎవరికి తెలియదనే చెప్పవచ్చు. ఆమె ప్రతిక్షణం ఆయన వెంట ఉండేవారు కోపంగా ఉన్నప్పుడు, సంతోషంగా ఉన్నప్పుడు, అనారోగ్యంగా ఉన్నప్పుడు, చివరికి ఆయనగారి చివరి ఘడియలప్పుడు కూడా ఆమె ఆయన వెంటే ఉన్నారు.

ఆయిషా (రజి) వారు ముహమ్మద్ (స) వారి గురించి చెబుతూ ఇలా అన్నారు. ఆయన ఏనాడు వ్యర్థమైన మాటలు ఆడేవారు కాదు. అసహ్యకరమైన పదజాలం వాడేవారు కాదు. బజారులలో బిగ్గరగా కేకలు వేయటం వంటివి అసలు చేసేవారుకాదు. ఎవ్వరైనా తప్పుడు మాటలు ఆడిన తనను అన్నా దానికి జవాబుకూడా చెప్పేవారు కాదు అంతేకాకుండా వారిని క్షమించేవారు. (ముసనద్ అహ్మద్)

మన ప్రియ ప్రవక్త ముహమ్మద్ (స) వారి విధానం ముస్లిం సమాజానికి తలమానికలాంటిది. ఆయన విధానం మనలను సన్మార్గంవైపు నడిపిస్తాయి.

హుసైన్ (రజి) వారు ఈ విధంగా ఉల్లేఖించారు. తన తండ్రిగారితో ఓ సభలో ఉండగా ముహమ్మద్ (స) వారి జీవన విధానం గురించి అడగగా మా తండ్రిగారు ఇలా తెలియజేశారు. మహాప్రవక్త (స) వారు కలుపుగోలు మనస్తత్వముగలవారు. ఉత్తమమైన సత్ప్రవర్తన కలవారు. బిగ్గరగా ఎనాడు మాట్లాడేవారు కాదు. ఇతరుల లోపాలను ఎంచేవారు కాదు. పిసనారితనం ఆయన ఛాయాలలోనే ఉండేది కాదు. తనకు ఇష్టం లేనివాటి గురించి పట్టించుకునేవారు కాదు.

ఆయనను నమ్ముకునేవారి నమ్మకాన్ని ఏనాడు వమ్ముచేసేవారు కాదు. మహా ప్రవక్త (స) వారు మూడు విషయాల నుండి అనగా ప్రదర్శనా

బుద్ధికి, గొప్పలకు పోవడానికి, అతిగా మాట్లాడేందుకు ఇష్టపడేవారు కాదు. అర్థంలేని మాటలు పలికేవారు కాదు. మరియు జనులకు మూడు విషయాల నుండి దూరంగా ఉండవలసినదిగా చెప్పేవారు. అందులో రెండు ఇతరుల లోపాలను ఎంచడం మానివేయండి అనేవారు. అలానే ఇతరుల రహస్య విషయాలను తెలుసుకునేందుకు ప్రయత్నించవద్దని వారించేవారు. దానివలన పుణ్యఫలం లభించే అవకాశం ఉంది. మహా ప్రవక్త (స) మాట్లాడేటప్పుడు సహబాలు మౌనంగా, శ్రద్ధగా వినేవారు. వారి తలలపై పక్షులు వాలినట్లుగా కదలకుండా కూర్చుండేవారు. మహాప్రవక్త (స) వారు మాట్లాడడం పూర్తి అయిన తరువాతనే సహబాలు ఏదైనా ప్రశ్నించేవారు. ఓ వ్యక్తి మాట్లాడుతుండగా మరో వ్యక్తి మధ్యలో మాట్లాడే వాడు కాదు. అందరూ మౌనంగా వినేవారు. అందరూ ఒకేమాట మీద ఉండేవారు. మహాప్రవక్త (స) వారు ఏదైనా చెబుతూ నవ్వినప్పుడు సహబీలు నవ్వేవారు. ఆయన ఆశ్చరకరమైన విషయాలు చెప్పేటప్పుడు ఆశ్చర్యంగా వినేవారు. ప్రవక్త (స) వారి వద్దకు ఎవరైనా కొత్తవారు వచ్చి కఠినంగా మాట్లాడిన సహనం వహించేవారు.

మన ప్రియ ప్రవక్త ముహమ్మద్ (స) వారి ఆచరణలు, అలవాట్లు ఒక్కొక్కటిగా తెలుసుకొని వాటికి అనుగుణంగా నడచుకోడానికి ప్రయత్నించాలి. మన మనస్సు ప్రేరేపించే విషయాల నుండి దూరంగా ఉండి ప్రవక్త (సల్లం) వారు బోధనలకు అనుగుణంగా జీవితం గడపటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

ముహమ్మద్ (స) వారు తన సహచరులకు ఇస్లాం ధర్మాన్ని వివరించే వారు. సృష్టికర్త అయిన అల్లాహ్‌తో పాటు మరొకరిని భాగస్వాములుగా చేస్తూ మరణించినవారు నరకానికి వెళతారు అని తెలియజేసేవారు.

(బుఖారి & ముస్లిం)

ముహమ్మద్ (స) ఇలా తెలియజేశారు. ముసల్మానులు అంటే ఇలా ఉంటారు. తన చేష్టలవల్లగాని మాటలవల్లగాని ఇతర ముసల్మానులు

రక్షింపబడేలా ఉండాలి మరియు ముహజిరీన్ అంటే ఇలా ఉంటారు. అల్లహ్ నిషేధించిన విషయాల నుండి దూరంగా ఉంటారు.

(బుఖారి & ముస్లిం)

ముహజిరీన్ అంటే ముహమ్మద్ (స) వారితో పాటు మక్కాలో ఉండి ఆయన మదీనాకు వలసవచ్చిన తరువాత వారు కూడా తమ ఆస్తిపాస్తులను విడచి మదీనా వలసవచ్చిన వారిని ముహజరీన్ అని పిలుస్తారు. ముహమ్మద్ (స) వారు ఇలా తెలియజేశారు. రాత్రి చీకటిలో మస్జిద్ వైపునకు వచ్చేవారికి తీర్పుదినం నాడు కాంతి లభిస్తుందని తెలియజేసారు. (తిర్మిజి)

మహాప్రవక్త (స) ఇలా తెలియజేశారు. ఓ దాసుడు తనకు తెలియకుండా తన నోటి నుండి వెలువడిన మాటలకు ప్రతిగా నరకంలో తూర్పు పడమర మధ్య ఎంత దూరం ఉందో అంత దూరం పడిపోతాడు.

(బుఖారి & ముస్లిం)

ప్రవక్త (సల్లం) వారు ఇలా అన్నారు. నేను శాపనార్థాలు పెట్టినవాడిని కాదు. కరుణ, ప్రేమ, దయా, గుణాలు పంచేవాడ్నిగా పంపబడ్డాను.

(ముస్లిం)

ఉమర్ (రజి) వారు ఈవిధంగా ఉల్లేఖించారు. మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఇలా అన్నారు “మీరు నన్ను అతిగా పొగడకండి, క్రైస్తవులు మరియం కుమారుడైన ఈసా స్థాయిని పెంచినట్లుగా నా స్థాయిని పెంచకండి.” (బుఖారి & ముస్లిం)

స్థాయి అంటే ప్రతి ప్రవక్తకు ఓ స్థాయి అనేది ఉంటుంది. ఆయనను ప్రవక్తగా కాకుండా దేవుని ప్రతిరూపంగా లేదా దేవుని కుమారునిగా చూడటం మహా పాపం.

జున్‌దుబ్ బిన్ అబ్దుల్లా (రజి) వారు ఈవిధంగా ఉల్లేఖించారు. మహా ప్రవక్త (స) వారు తన మరణానికి ఐదు రోజుల ముందు ఇలా అన్నారు. అల్లాహ్ తరుఫు నుండి ఈ విషయం తెలియజేస్తున్నాను.

అల్లాహుతఆలా ఇబ్రాహీమ్ (అ) ను తన స్నేహితునిగా చేసుకున్న విధంగా నన్ను కూడా తన స్నేహితునిగా చేసుకున్నాడు. మీలో ఎవరినైననూ నేను స్నేహితునిగా చేసుకుంటే అబూబకర్ సిద్దీఖ్ (ర) ని స్నేహితునిగా చేసుకుంటాను. జాగ్రత్త! పూర్వం గడచిన వారి సంతతిలో వారి వారి ప్రవక్తల సమాధులను ఆరాధన మందిరాలుగా చేసుకున్నారు. జాగ్రత్త మీరు నా సమాధిని అలా చేయకండి. నేను దానిని ఖండిస్తున్నాను.

(ముస్లిం)

ఒకటిగాని అంతకంటే ఎక్కువగాని సమాధులు ఉన్న మసీదులలో నమాజు చదవకండి.

## దాంపత్య జీవితం

సంసారమనే ప్రపంచానికి పునాది స్త్రీ. ప్రకృతిపరంగా అల్లాహ్ మగవాడికి హృదయాన్ని తృప్తిపరచే జోడిని ఇచ్చాడు.

మహాప్రవక్త (స) వారు ఇలా అన్నారు. ఈ ప్రపంచములోని సమస్తం మానవునికి ఉపయోగకరమైనవి వాటిలో అత్యుత్తమమైనది. ఉత్తమరాలైన భార్య. (జామెసగీర్)

ఆయిషా (రజి) వారు ఈవిధంగా ఉల్లేఖించారు. నన్ను ప్రవక్త (సల్లం) వారు 'ఓ ఆయిష్' అని ప్రేమగా పిలిచేవారు. ఆయన అలా పిలిచేటప్పుడు నా మనస్సు ఉప్పొంగిపోయేది.

మహా ప్రవక్త (స) వారు తన భార్యలతో ఎంతో అన్యోన్యతగా ఉండేవారు. వారిపై ఎంతో ప్రేమాభిమానాల్ని కురిపించేవారు. తాను ఈ అరబ్బు ప్రాంతానికి అధిపతి అయినప్పటికి అహంభావం కాని గర్వంకాని ఆయనలో మచ్చుకైనా ఉండేది కాదు.

ఆయిషా (రజి.అ) వారు ముహమ్మద్ (స) వారి గురించి చెబుతూ ఇలా అన్నారు. తను నేను త్రాగగా మిగిలిన నీరు త్రాగేవారు. నేను ఎముకకు అంటి ఉన్న మాంసంలో నుండి కొంత తినగా మిగిలిన దానిని ప్రవక్త (స) వారు తినేవారు (ముస్లిం)

ఆయిషా (రజి.అ) వారు ఉల్లేఖించారు. ముహమ్మద్ (స) వారు తన భార్యలలో ఎవరినైనా ముద్దుపెట్టుకున్న తరువాత వజూ చేయకుండానే నమాజుకు వెళ్ళేవారు. (అబుదావూద్)

(వజూతో ఉండగా భార్యను ముద్దు పెట్టుకున్న తరువాత మజీరానిచో వజూ విరిగిపోదు)

అమర్ బిన్ ఆస్ (రజి) వారు ఇలా ఉల్లేఖించారు. ఓ మహా ప్రవక్త (స) మీకు అందరికంటే ప్రియమైన వారు ఎవరు అని అడిగాను. అంతట ముహమ్మద్ (స) వారు నాకు ఆయిషా (రజి) అంటే చాలా ఇష్టం అన్నారు. (బుఖారి & ముస్లిం)

ఎవరైతే తమ సంసార జీవితం సుఖమయం చేయదలచుకుంటారో వారు తప్పకుండా అయిషా (రజి.అ) వారు ఉల్లేఖించిన హదీసులు గమనించవలసి ఉంటుంది. తమతో మహాప్రవక్త (స) వారు ఎలా వ్యవహరించేవారో తెలియజేసిన విషయాలు చదివితే మనకు ఎన్నో విషయాలు అవగతమవుతాయి.

ఆయిషా (రజి.అ) వారు ఇలా తెలియజేశారు. నేను మహాప్రవక్త (సల్లం) వారు ఒకే పాత్ర నుండి నీళ్ళు తీసుకొని గుసుల్ (స్నానం) చేసేవారము. (బుఖారి)

మహా ప్రవక్త (సల్లం) వారు తమ భార్యలను సంతోషపెట్టే ఏ అవకాశాన్ని విడిచిపెట్టేవారు కాదు.

ఆయిషా (రజి.అ) వారు ఇలా తెలిపారు. నేను మహా ప్రవక్త (స) వారితో ఓ ప్రయాణంలో ఉన్నాను ఆ సమయంలో నేను చాలా సన్నగా ఉండేదాన్ని ముహమ్మద్ (స) వారు తన సహచరులకు ముందుకు నడవమని ఆజ్ఞాపించారు. వారు ముందుకు వెళ్ళిన తరువాత ఆయన నాతో ఇలా అన్నారు. మనం పరుగు పందెం వేద్దామా అన్నారు. నేను అలాగే అన్నాను. ఇద్దరం కలిసి పందెం వేసుకున్నాము. నేను ముందు వచ్చాను. మహా ప్రవక్త (స) వారు మౌనంగా ఉండిపోయారు. కొంతకాలం తరువాత మేము మరలా వేరేచోట ప్రయాణంలో ఉన్నాము. ఆ సమయానికి నేను కాస్తా ఒళ్ళు చేసాను. మరలా ముహమ్మద్ (స) వారు నాతో మనం

పరుగుపందెం వేద్దామా అని అడిగారు. నేను సరే అన్నాను. ఈసారి మహాప్రవక్త (స) ముందువచ్చారు. ఆయన నవ్వుతూ ఇది ఇంతకుముందు నన్ను ఓడించినందుకు బదులుతీర్చాను అన్నారు. (అహ్మద్)

మహా ప్రవక్త (స) వారు తమ భార్యలను సంతృప్తి పరచడానికి వీలైనంత వరకు ప్రయత్నించేవారు. మనం ప్రపంచంలోని అనేక ప్రముఖుల జీవితం గురించి తెలుసుకుంటే వారి జనుల మధ్యలో ఎంతో సేవాభావం కల్గి ఉన్నప్పటికిని తన వాళ్ళను విస్మరిస్తారు తమ జీవితాన్ని జనుల కోసమే అర్పించినట్లు చెప్పుకునే వారు కూడా తమ వారిని అంతగా పట్టించుకోరు. కాని ముహమ్మద్ (స) వారు సర్వమానవాళి కోసం ఎన్నుకోబడిన ప్రవక్త సందేహరుని బాధ్యత కల్గి ఉన్నప్పటికి ఆ బాధ్యత నిర్వర్తించడంలో ఎలాంటి లోటు చెయ్యలేదు. అలానే తన ఇంటివారి పట్ల ఏనాడు అశ్రద్ధ చూపలేదు.

ఇమామ్ బుఖారి (రహ) వారు తన బుఖారి గ్రంథంలో ఈ విషయాన్ని పొందుపరిచారు. మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు సఫియా బిన్‌తే హై (రజి) వారితో వివాహం చేసుకున్న తరువాత ఖైబర్ యుద్ధం నుండి తిరిగివస్తూ సఫియా (రజి) వారు ప్రయాణించే ఒంటెకు ఓ పరదాను ఏర్పాటు చేసారు. మహా ప్రవక్త (స) వారు ఒంటెకు దగ్గరగా కూర్చుని తమ మొకాలుని ముందువంచారు. సఫియా (రజి) వారు ప్రవక్త (స) వారి మోకాలిపై తన కాళ్ళను ఉంచి ఒంటెపైకి ఎక్కారు. (బుఖారి)

ముహమ్మద్ (స) ఇలా సెలవిచ్చారు జాగ్రత్త! స్త్రీల పట్ల మంచిగా మెలగండి అని అన్నారు.

## భార్యలు

మహాప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారు 11 మందిని వివాహం చేసుకున్నారు. వారు ఉమ్మెహాతుల్ ముమీనీన్ అని పిలువబడేవారు. దీని అర్థం ముస్లింల యొక్క తల్లులు. మహా ప్రవక్త చనిపోయేనాటికి ఆయన వద్ద తొమ్మిందుగురు భార్యలుండేవారు. మహా ప్రవక్త (స) వారు వివాహం ఆడిన స్త్రీలు వితంతువు, నిస్సాహాయులు విడాకులు పుచ్చుకున్నవారు

ఉన్నారు. వారిలో ఆయిషా (రజి.అ) వారు మాత్రమే కన్య మిగిలిన వారంత ఇంతకు పూర్వం వేరొకరితో వివాహం ఆడినవారే. మహా ప్రవక్త (స) వారికి అంతమంది భార్యలు ఉన్నా అందరిని సమానంగా చూసేవారు. వారిపట్ల న్యాయం చేసేవారు. ఎవరికి ఎలాంటి సమస్య రానిచ్చేవారు కాదు.

ఆయిషా (రజి.అ) వారు ఇలా తెలియజేశారు. మహా ప్రవక్త (స.) వారు ఎక్కడకయినా ప్రయాణానికి బయలుదేరినప్పుడు వారి సతీమణులలో ఒకరిని తమతోపాటు తీసుకువెళ్ళేవారు. అలా ఎవరిని తీసుకువెళ్ళాలనే నిర్ణయం కోసం చీటీలు వేసి ఎవరి పేరు వస్తే వారిని తమతో తీసుకొని వెళ్ళేవారు. అలాగే మహా ప్రవక్త (స) వారు ప్రతీ భార్యకు ఓ దినాన్ని కేటాయించి ఆరోజంతా వారితోనే ఉండేవారు.

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు న్యాయానికి, సత్యానికి నిలువుటద్దంలాంటివారు.

అనస్ (రజి) వారు ఉల్లేఖించారు.

ముహమ్మద్ (స) వారికి ఉన్న తొమ్మండుగురి భార్యలలో ఒక్కొక్కరికి ఒక్కోరోజు కేటాయించేవారు. భార్యల మధ్య ఓ ఒప్పందం ఉండేది. అది ఏమిటంటే ఏ భార్య వద్ద ఉండే భాగ్యం వస్తుందో ఆరోజు ఆ భార్య ఇంటిలో మిగిలిన వారు సమావేశమయ్యే వారు.

ఓసారి అయిషా (రజి.అ) వారి వంతు ఆరోజు అక్కడికి జైనబ్ (రజి) వారు వచ్చారు. అప్పుడు ప్రవక్త (స) వారు ఆమె వైపునకు చేయిచాపారు. అంతలో అక్కడే ఉన్న ఆయిషా (రజి.అ) ఆమె జైనబ్ (రజి) వారు అని గుర్తుచేయగా ప్రవక్త (స) వారు తన చేయిని వెనక్కి తీసుకున్నారు. (ముస్లిం)

ముహమ్మద్ (స) వారు తన మాటల ద్వారా చేష్టల ద్వారా ఎల్లవేళలా దేవున్ని స్మరిస్తూ ఉండేవారు. అలానే తన భార్యలకు కూడా ప్రోత్సహించేవారు. వారిలో దైవభీతిని కల్గించేవారు దేవుని ఆజ్ఞ.

నీ ఇంటివారికి నమాజు చదవమని చెప్పు. నీవు కూడా నమాజును స్థిరంగా చదువు. నేను మీ నుండి ఉపాధిని కోరటం లేదు. నేను మీకు

ఉపాధి నిచ్చేవాడ్ని చివరికి భయభక్తులు కలవారే ప్రయోజనం పొందుతారు, సాఫల్యాన్ని సాధిస్తారు. (బుఖారి & ముస్లిం)

ఆయిషా (రజి.అ) వారు ఇలా తెలియజేశారు. మహా ప్రవక్త (స) వారు అర్ధరాత్రి సమయం లేచి నమాజు చదివేవారు నేను ఆయనగారి పడకకు అడ్డంగా పడుకునేదాన్ని ప్రవక్త (స) వారు వితర్ నమాజు చదవటం మొదలు పెట్టినప్పుడు నన్ను నిద్రలేపేవారు. (బుఖారి)

అబూహురైనా (రజి) వారు ఉల్లేఖించారు. మహా ప్రవక్త (సల్లం) వారు ఇలా ఉపదేశించారు. అర్ధరాత్రి లేచి తహజ్జుద్ నమాజ్ చదివి మరియు తన భార్యను కూడా నిద్రలేపి ఆమెచేత కూడ నమాజు చదివించి ఒకవేళ ఆమె నిద్రలేవకపోతే ఆమె ముఖంపై నీళ్ళు చల్లి నిద్రలేపి నమాజు చదవడానికి దోహదపడిన వ్యక్తిపై అల్లాహ్ కరుణకురిపించుగాక! రాత్రిపూట లేచి తహజ్జుద్ నమాజు చదివి, తన భర్తను నిద్రలేపి ఒకవేళ నిద్రలేవకపోతే ముఖంపై నీళ్లు చల్లి నమాజు చదవడానికి దోహదపడిన స్త్రీ పై అల్లాహ్ కరుణ కురిపించుగాక. (బుఖారి)

ముహమ్మద్ (స) వారు పవిత్రమైన హృదయం కలవారు. పరిశుభ్రతను పాటించేవారు మిస్వాఖ్ చేయటం ఎక్కువ ఇష్టపడేవారు మరియు ఇతరులకు కూడా మిస్వాఖ్ చేయమని ఆజ్ఞాపించేవారు.

ముహమ్మద్ (స) వారు ఇలా అన్నారు. "నా అనుచర సమాజానికి కష్టం కలుగుతుందని నేను భావించకపోతే, ప్రతి నమాజుకు ముందు మిస్వాక్ (బ్రష్) చేసుకోవాలని ఆదేశించేవాడ్ని"(బుఖారి-2, 67వ పేజి)

హుజైఫా (రజి) వారు ఉల్లేఖించారు. మహాప్రవక్త (స) వారు నిద్ర నుండి లేవగానే మిస్వాఖ్ చేసుకునేవారు. (ముస్లిం)

షరీహ్‌బిన్ హనీ (రజి) వారు ఇలా తెలిపారు. నేను ఆయిషా (రజి) వారితో మహా ప్రవక్త ఇంటికి వచ్చిన వెంటనే ఏం పని చేసేవారు? అని అడగగా ఆయన ముందుగా మిస్వాక్ చేసేవారు అని అన్నారు. (ముస్లిం)

మహా ప్రవక్త (స) వారు ఇంటిలో ప్రవేశించేటప్పుడు ఈక్రింది దు'ఆ' చదివేవారు.

"బిస్మిల్లాహి వలజ్ నా వబిస్ మిల్లాహి ఖరజ్నా వఅలా రబ్బినా తవక్కల్నా"

అర్థం : అల్లాహ్ నామస్మరణంతో లోపలికి ప్రవేశించుచున్నాను మరియు అల్లాహ్ నామ స్మరణతోనే బయటకు వచ్చాను. మా పోషకుడైన పాలకుడైన అల్లాహ్‌పైనే విశ్వాసముంచాము. ఇంటిలోనివారికి సలాము చెప్పి ఇంటిలోనికి ప్రవేశించేవారు. ఇది మహా ప్రవక్త (స) వారి ఇంటిలోనికి వెళ్ళే ఉత్తమమైన పద్ధతి ఇలాంటి విధానాన్ని మనము కూడా ఆచరించుట వలన ఇహ పరలోకాలలో ఎంతో మేలు కల్గుతుంది. (బుఖారి)

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఇస్లాం సైన్యానికి అధిపతి బాధ్యతలతో పాటు ప్రవక్త బాధ్యతలు మరియు ఎందరో వచ్చి అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం ఇస్లాం ధర్మ ప్రచారం ఇలా అనేక బాధ్యతలు నెరవేర్చుతుండేవారు. ఇన్ని బాధ్యతలు తనపై ఉన్నా ఏనాడు ఆయన చిరాకు చెందలేదు. ఎవరిని అశ్రద్ధ చేయలేదు. తనపై ఇన్ని బాధ్యతలు ఉన్నప్పటికి చిన్న పిల్లలతో ఎంతో ప్రేమతో స్నేహ పూర్వకంగా మెలిగేవారు. చిన్నపిల్లలతో సరదాగా ఆటలు ఆడేవారు. మహా ప్రవక్త (సల్లం) వారు పిల్లల హృదయాలలలో కూడా స్థిర స్థానాన్ని ఏర్పర్చుకొనేవారు.

అబుహురైరా (రజి) వారు ఇలా తెలియజేశారు. కొందరు ప్రవక్త (స) వారిని ఇలా ప్రశ్నించారు. ఓ ప్రవక్త (స) మేము మాలో మేము వేళాకోళం ఆడుతూ నవ్వుకుంటాము అలా చెయ్యవచ్చునా? మహా ప్రవక్త (స) ఇలా అన్నారు హా కాని (వేళాకోళంలోకూడా) కేవలం సత్యాన్ని పలకాలి. (ముసనద్ అహ్మద్)

మహా ప్రవక్త (స) వారు తమాషా అయిన పేర్లు పెట్టి పిలిచేవారు.

అనస్ (రజి) వారు ఇలా తెలియజేశారు. మహాప్రవక్త (స) వారు నన్ను సరదాగా ఓ రెండు చెవులవాడా అని పిలిచేవారు.

(అబుదావూద్)

మరో హదీసులో అనస్ (రజి) వారు ఇలా తెలియజేశారు. ఉమ్మె సులైమ్ (రజి) వారి వద్ద ఒక బాలుడు ఉండేవాడు. వారిపేరు అబుఅమీర్ మహా ప్రవక్త (స) వారు ఉమ్మె సులైమ్ (రజి) దగ్గరకు వెళ్ళేటప్పుడు ఆ బాలునితో వేళాకోళం ఆడేవారు. ఒకసారి మహా ప్రవక్త (స) వారు అక్కడికి వెళ్ళినప్పుడు ఆ బాలుడు ముభావంగా కూర్చుని ఉన్నాడు. అది గమనించిన మహా ప్రవక్త (స) వారు ఓ అబు అమీర్ ఏమిటి అలా ఉన్నావు అని అడిగారు. అక్కడ ఉన్నవారు ముహమ్మద్ (స) వారితో అబూఅమీర్ ముభావంగా ఉండటానికి కారణం అబూ అమీర్ వద్ద ఓ చిన్న పక్షి ఉండేది. దానితో ఆడుకునే వాడు అది చచ్చిపోయింది. అందువలననే ముభావంగా ఉన్నాడు అని చెప్పారు. అప్పుడు ముహమ్మద్ (స) వారు ఇలా అన్నారు యా అబా ఉమైర్ మా ఫఅలన్నుగైరు. ఓ అబూ ఉమైర్ నీ పిట్ట ఏమి చేస్తుంది? అని అడిగారు. (బుఖారి & ముస్లిం)

చిన్న పిల్లలతోనే కాదు రసూలుల్లాహ్ (స) పెద్దవారితో కూడా సరదాగా ఉండేవారు. ఇదే విషయాన్ని అనస్ (రజి) వారు ఓ సంఘటన గురించి ఇలా తెలియజేశారు. జాహిర్ బిన్ హరామ్ (రజి) పేరు గల అందవికారమైన ఓ పల్లెటూరి వ్యక్తి ఉండేవాడు. ఆయనను మహా ప్రవక్త (స) ఎంతగానో అభిమానించేవారు. ఓరోజు మహా ప్రవక్త (స) వారు ఆ వ్యక్తి వ్యాపారం చేస్తు ఉండగా వెనకాలే వెళ్ళి ఆయన వెనుక నుండి కౌగలించుకున్నారు. ఆ వ్యక్తి తనను వెనుక నుండి పట్టుకున్నదెవరో గుర్తించలేకపోయాడు. ఎవరు మీరు నన్ను వదలండి అన్నాడు. కాసేపటికి తనను పట్టుకున్నది మహా ప్రవక్త (స) ను తెలియగానే ప్రవక్త (స) వారి మరింత హత్తుకుపోయాడు. ఆ పట్టు నుండి ఏ మాత్రం విడిపోవుటకు ప్రయత్నించలేదు. ప్రవక్త (స) వారు ఇలా అనసాగారు. “చెప్పండి ఈ బానిసను ఎవరు కొనుక్కుంటారు?” ఇది విని జాహిర్ (రజి) ఇలా అన్నారు. అల్లాహ్ సాక్షిగా ఓ మహా ప్రవక్త మీరు నన్ను అమ్మదలచితే నా వెల చాలా తక్కువే మహాప్రవక్త (స) అన్నారు నీవు మాత్రం అల్లాహ్ వద్ద ఎంతో విలువైనవాడవు అన్నారు. (అహ్మద్)

ఇవి కేవలం మహాప్రవక్త ముహమ్మద్ (స) వారి నిరాడంబరానికి అత్యుత్తమ వ్యక్తిత్వానికి చిన్న ఉదాహరణలు మాత్రమే.

మహా ప్రవక్త (స) వారు పగలబడి నవ్వేవారు కాదు. కేవలం చిరునవ్వు నవ్వేవారు.

ఉమ్ముల్ ముమినీన్ ఆయిషా (రజి) వారు ఇలా తెలియజేశారు. మహాప్రవక్త (స) వారు ఏనాడు పగలబడి నవ్వటం నేను చూడలేదు. ప్రవక్త (స) వారు చిరునవ్వు నవేవ్వారు. (బుఖారి & ముస్లిం)

ఎంతో సరదా మనస్తత్వం గల మహా ప్రవక్త (స) ఏదైనా ఇస్లాం ధర్మానికి విరుద్ధమైన వాటిని చూడగానే ప్రవక్త (స) వారి ముఖవర్ఛస్సు మారిపోయేది. కోపంతో కందిపోయేది. ఆయిషా (రజి) వారు ఇలా తెలిపారు. మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారు ఓ ప్రయాణం నుండి తిరిగి ఇంటికివచ్చారు. నేను ఇంటి గుమ్మానికి ఓ పరదాను కట్టాను దానిపై జీవరాసుల బొమ్మలు ఉన్నాయి. అది గమనించి ప్రవక్త (స) వారి ముఖం రంగు మారిపోయింది. ఆ పరదాను ఊడబీకి అవతల పారేసారు. ఆయిషా అని కోపంగా పిలిచారు. “అల్లాహ్ సృష్టించిన వాటిని ప్రతి సృష్టిచేయదలచిన వారిని (అంటే జీవరాశుల చిత్రపటాలు ప్రతిమలు తయారు చేసేవారిని) తీర్పు దినాన కఠినంగా శిక్షిస్తాడు అని అన్నారు.

(బుఖారి-3, హదీస్ 2479 & బుఖారి-7, హదీసులు 5955 & 6109)

పై హదీసు వలన మనకు తెలియవచ్చేది ఏమిటంటే ఇళ్ళలో ప్రాణుల చిత్రపటాలు, ప్రతిమలు, బొమ్మలు, వగైరా వగైరా వంటివి పెట్టుకోవడం గోడలకు అలంకరించటం పాపమే కాకుండా ఇటువంటివి ఉన్న ప్రదేశాలకు కరుణ కురిపించే దైవదూతలు రారు.

## కుమార్తెలు

ముహమ్మద్ (స) వారు ప్రవక్తకాక మునుపు మక్కా మరియు అరబ్బు ప్రాంతాలలో అరాచకాలు, మూఢాచారాలు, అజ్ఞానం ప్రబలిపోయి

ఉండేవి. వీరు చేసే అరాచకాలలో స్త్రీలను హింసించుట, ఆడ శిశువు జన్మించగానే సజీవ సమాధి చేయుట, స్త్రీలను అంగడి వస్తువుగా చూచుట మరియు ఆస్థిలో భాగం ఇవ్వడం మాట అటుంచితే వారి ఆధీనంలోని స్త్రీలను కూడా ఆస్తిలోని భాగంగా భావించి వారిని కూడా పంచుకొనుట. ఇలాంటి సమయంలో మహా ప్రవక్త (స) సత్య ధర్మాన్ని తీసుకొనివచ్చారు. సమాజములో స్త్రీలకు గౌరవమైన సముచిత స్థానాన్ని కల్పించారు. స్త్రీని తల్లిగా, చెల్లిగా, కుమార్తెగా, మేనత్తగా ఓ గౌరవ స్థానాన్ని కల్పించారు.

ముహమ్మద్ (స) వారు తన కుమార్తెలను ఎంతో అప్యాయంగా ప్రేమగా చూసుకునేవారు. ఫాతిమా (రజి) వారు ముహమ్మద్ (స) వద్దకు వచ్చినప్పుడు ఆమె చేతిపై ముద్దు పెట్టేవారు. తరువాత తన ప్రక్కన కూర్చుండపెట్టుకునేవారు. ముహమ్మద్ (స) వారు ఎప్పుడైన తన కుమార్తెల ఇంటికి వెళితే వారు కూడా మహాప్రవక్త (స) వారి చేయి పట్టుకుని చేతిపై ముద్దు బెట్టుకునేవారు. ఆయన కూర్చోవడానికి ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసేవారు. (అబుదావుద్/తిర్మిజి/నసాయి)

తన కుమార్తెల పట్ల ఎంత ప్రేమ ఉన్నా ధర్మ విషయంలో నిక్కచ్చిగా ఉండేవారు. (తబ్బత్ యదా అబీ లహ బిన్ వతబ్) అవతరించి నప్పుడు ముహమ్మద్ (స) వారి కుమార్తెలైన రుఖయ్యా (రజి), కుల్‌సుమ్ (రజి) అబులహబ్ కుమారులైన ఉత్‌బా మరియు ఉతైబా వివాహమాడి యున్నారు.

పై చెప్పిన వచనము అవతరించినప్పుడు వారు ముహమ్మద్ (స) కుమార్తెలకు విడాకులిచ్చి మహాప్రవక్త (స) వారి ఇంటిలో వదలి వెళ్ళిపోయారు. తమ కుమార్తెలకు విడాకులు ఇచ్చినా మహా ప్రవక్త చలించలేదు. తన ధర్మాన్ని ప్రక్కనపెట్టి తన కుమార్తెల జీవితాన్ని చక్కదిద్దుదామని ఆలోచించలేదు. మక్కాలోని అవిశ్వాసులు ఇలా చాలా విధాలుగా ప్రవక్త (స) వారిని ఇబ్బందిపెట్టి చివరకి తన కుమార్తెలకు విడాకులిచ్చినా తన ధర్మంపై స్థిరంగా ఉన్నారు. ఇస్లాం ధర్మ ప్రచారంలో నిమగ్నమై ఉండేవారు.

ముహమ్మద్ (స) వారు తన కుమార్తెలపై ఎంతో ప్రేమ చూపేవారు. ఆయిషా (రజి) వారు ఈవిధంగా ఉల్లేఖించారు. ఒకసారి మహాప్రవక్త (సల్లం) వారి భార్యలైన మేమంత ఆయన వద్ద ఉండగా హజరత్ ఫాతిమా (రజి) వారు అక్కడకు వచ్చారు. ఆమెను మహాప్రవక్త (స) వారు ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించి తన ప్రక్కన కూర్చుండబెట్టుకున్నారు. (ముస్లిం)

ముహమ్మద్ (స) వారు తన కుమార్తెలను ఎంతో ప్రేమించేవారు. దీనికి ఓ ఉదాహరణ ఫాతిమా (రజి) వారు తిరగలి రుబ్బడం వలన చేతులు బొబ్బలు కట్టినాయి. ఈ విషయం తన తండ్రికి చెప్పి తనకు ఓ పనివాడ్ని పురమాయించమని చెప్పడానికని ఆయన ఇంటికి వచ్చింది. ఆ సమయంలో ప్రవక్త (స) వారు అక్కడ లేరు. ఆయిషా (రజి) వారికి ఈ విషయాన్ని తండ్రికి తెలియజేయమని చెప్పి ఇంటికి వెళ్ళిపోయారామే. రాత్రి పొద్దుపోయే సమయానికి ప్రవక్త (స) వారు ఆయిషా (రజి) వారి వద్దకు వచ్చారు. అప్పుడు ఆయిషా (రజి) వారు ఫాతిమా (రజి) వారు వచ్చిన విషయాన్ని ఆమె అవసరాన్ని వివరించారు. అది విన్న వెంటనే ముహమ్మద్ (స) వారు ఫాతిమా (రజి) ఇంటికి బయలుదేరారు. ఈవిషయమై అలీ (రజి) వారు ఇలా అన్నారు. మేము నిద్రపోవడానికి ఉపక్రమించాము. ఆ సమయం వారి రాకను గమనించిన మేము లేవబోయాము. మహా ప్రవక్త (స) మమ్మల్ని లేవ వద్దని వారించి మా ఇద్దరి మధ్యన కూర్చున్నారు. ఆయన మధ్య కూర్చునప్పుడు ప్రవక్త (స) వారి పాదాల యొక్క చల్లదనం నాకు తాకసాగింది. ప్రవక్త (స) వారు ఇలా అన్నారు. ఓ బానిస మరియు సేవకుని కంటే ఎక్కువ ఉపయోగపడే విషయం చెప్పనా అన్నారు? మీరు నిద్రకు ఉపక్రమించే టప్పుడు అల్లాహు అక్బర్ అని 34 సార్లు సుబహానల్లా 33 సార్లు. అల్‌హందులిల్లాహి అని 33 సార్లు చదివినచో బానిస మరియు సేవకుని కంటే ఎంతో ఉత్తమమైనవి.

(బుఖారి–5, హదీస్ 3705, పేజి 164 & బుఖారి–7, హదీస్ 628, పేజి 628 & బుఖారి–4, హదీస్ 3113, పేజి 480)

మన ప్రవక్త (స) వారు సహనం వహించడంలో ఎంతో గొప్పవారు

ఫాతిమా (రజి) వారు తప్ప మిగిలిన పిల్లలంతా ప్రవక్త (స) వారి జీవితకాలంలోనే మరణించారు ఇలా తనకు ఎన్ని కష్టాలు వచ్చినా తను ఏనాడు గగ్గోలు పెట్టి ఏడ్వడం, తల్లడిల్లిపోవడం చేయలేదు. ఎంతో సహనంతో కష్టాలను, బాధలను భరించారు. ప్రవక్త (స) వారి జీవితం మనకు ఆదర్శం.

మహా ప్రవక్త (స) వారు ఇలా అన్నారు. దుఖంలో ఉన్నవారిని ఓదారిస్తే ఎంతోమేలు కల్గుతుంది. అలానే ఏదైనా కష్టం వచ్చినప్పుడు ఈ క్రింది దు'ఆ' చదవమన్నారు.

**"ఇన్నలిల్లాహి వఇన్నా ఇలైహి రాజిఊన్, అల్లాహుమ్మ అజిర్‌నీ ఫీ ముసిబతీ వ అఖ్‌లిఫ్ లీ ఖైరమ్ మిన్‌హా."**

అర్థం : మేమంతా అల్లాహ్ దాసులమే అందరూ ఆయన వద్దకే తిరిగి వెళ్ళవలసిందే, ఓ అల్లాహ్ నీవు మా కష్టాలను ఇబ్బందులను పుణ్య కార్యములుగా మరియు మాకు మేలుచేకూరే భాగ్యాన్ని కలుగజేయు.

(ముస్లిం)

**ఇన్నమాయువఫ్ఫ స్సాబిరూన**
**అజ్‌ర హుమ్ బిగైరిహిసాబ్** (29:10)

అర్థం : సహనం వహించినవారికే పూర్తి ప్రతిఫలాన్ని ఇవ్వబడుతుంది.

## నిదురించే విధానం

అబుహురైరా (రజి) వారు ఉల్లేఖించారు. మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఇలా తెలిపారు. మీరు నిద్రపోవుటకు ఉపక్రమించే ముందు, ముందుగా మీరు పడుకునే పడకపై గల దుప్పటిని (బెడ్‌షీట్) రెండు అంచులు పట్టుకుని దులపండి మరియు బిస్మిల్లాహ్ అనండి ఇలా చేయుటవలన అందులో ఉన్న వస్తువులు (లేదా ధూళి వగైరా వగైరా) రాలిపోతుంది. తరువాత కుడివైపుకు ఒదిగి పడుకోండి. తరువాత ఈ క్రింది దు "ఆ" చదవండి.

సుబ్‌హానకఅల్లాహుమ్మ రబ్బి బిక వజ అతు జన్‌బీ వబిక అర్‌ఫ అహు ఇన్ అమ్‌సక్‌త నఫ్‌సీ ఫగ్ ఫిర్‌లహా వ ఇన్ అర్ సల్‌తహా పహ్ ఫజ్ హాబిమా తహ్‌ఫజు బిహి ఇబాదకస్ సాలిహీన్.

అర్థం : ఓ అల్లాహ్ నీ పవిత్రతను కొనియాడుచున్నాను. ఓ నా పాలకుడా నీ నామము స్మరిస్తూ పడుకొనుచున్నాను మరియు నీ నామ స్మరణతోనే లేస్తాను. ఒకవేళ నా ప్రాణం నిలిపి ఉంచితే దాన్ని మన్నించు ఒకవేళ విడిచిపెడితే దాన్ని రక్షించు ఎలా అయితే నీవు నీ పుణ్య దాసులను రక్షిస్తావో. (ముస్లిం)

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఇలా అన్నారు. మీరు నిద్రకు ఉపక్రమించే ముందు నమాజు చదువుటకు ముందు ఏవిధంగా వజూ చేసుకుంటారో అలానే వజూ చేసుకుని కుడివైపునకు తిరిగిపడుకోండి. (బుఖారి & ముస్లిం)

ఉమ్ముల్ ముమినీన్ ఆయిషా (రజి.అ) వారు ఈవిధంగా ఉల్లేఖించారు. మహాప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారు ప్రతి రాత్రి పడకపైకి వెళ్ళగానే (ఖుల్‌హు వల్లాహు అహద్) మరియు (ఖుల్ అఉజుబి రబ్బిల్ ఫలఖ్) మరియు (ఖుల్ అఉజుబి రబ్బిన్నాస్) సూరాలు చదివి రెండు అర చేతులపై ఊది ముఖముపైనా, చేతులపైనా, ఛాతిపైనా ఇలా చేతులు ఎక్కడ వరకు అందితే అంత వరకు చేతులతో రుద్దుకునేవారు. ఇలా మూడుసార్లు చేసేవారు. (బుఖారి)

అనస్ (రజి) వారు ఈవిధంగా ఉల్లేఖించారు. మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు పడకపై పడుకునేముందు ఈ క్రింది దు"ఆ" చదివేవారు.

అల్ హమ్ దులిల్లాహిల్ల జీ అల్‌అమనా వసఖానా వకఫానా వ అల్ అనా ఫకమ్ మిమ్మన్ లా కాఫీయ లాహు వలా ముపీ.

**అర్థం :** తినిపించిన త్రాగించిన అల్లాహ్‌కు కృతజ్ఞతలు. అవి మాకు తృప్తి నిచ్చాయి. మరియు స్థిరత్వానిచ్చాయి. కాని ఎంతోమంది చాలి చాలనటు వంటి జీవనాన్ని వెలిబుచ్చుతున్నారు. (ముస్లిం)

ఉమ్ముల్ మొమినూన్ ఆయిషా (రజి.అ) ఇలా తెలియజేశారు. మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు పడుకునే పడక ఓ తోలు సంచిలో ఖర్జూరపు పీచు నింపి ఉండేది. (ముస్లిం)

మహా ప్రవక్త (స) వారి వద్దకు కొందరు సహచరులు వచ్చారు. వారిలో ఉమర్ (రజి) వారు కూడా ఉన్నారు. మహా ప్రవక్త (స) వారు ఆ సమయంలో పడుకొని ఉన్నారు. వారి రాకను గమనించి లేచి ప్రక్కకు ఒరిగారు. అక్కడకు వచ్చిన వారిలో ఉమర్ (రజి) వారు మహా ప్రవక్త (స) వారి వీపుపైన తన పడకకు అల్లిన తాళ్ళ గుర్తులు పడి ఉండటాన్ని చూసి కంటతడి పెట్టుకున్నారు. మహా ప్రవక్త (స) వారు ఉమర్ ఏ విషయం నీ కంట తడిపెట్టించింది? అని ప్రశ్నించారు ఉమర్ (రజి) వారు ఇలా అన్నారు ఓ ప్రవక్త (స) కైసర్ మరియు కుస్‌రా రాజుల కంటే మీరు ఎంతో ఉన్నతులు. వారు మీ ముందు ఎందుకూ పనికిరారు. అయిన వారు అష్ట ఐశ్వర్యాలను అనుభవిస్తున్నారు. మీరు దేవుని ప్రవక్త అయి వుండి ఇలాంటి దుస్థితి మీరు పడుకోడాని కూడా ఒక మెత్తటి పరుపు కూడా లేదే అని బాధపడుతున్నాను. అది విన్న ముహమ్మద్ (సల్లం) వారు ఇలా అన్నారు. ఓ ఉమర్ (రజి) వారికోసం ఇహలోకం మన కోసం పరలోకం అన్న విషయం నీకు ఇష్టం లేదా? ఉమర్ (రజి) వారు "తప్పకుండా" అని అన్నారు. మరి ఇలాంటి వన్ని (ఇహ లోకంలో) మామూలే. (అహ్మద్)

## తహజ్జుద్ నమాజు

మదీనా అంతా కటికచీకటి అంత నిశ్శబ్ధం కాని మహా ప్రవక్త (స) వారు లేచి నమాజు కోసం సిద్ధం అయ్యేవారు. అల్లాహ్ ఆజ్ఞను సిరసా వహించడంలో నిమగ్నమైయ్యేవారు.

యా అయ్యుహల్ ముజమ్మిల్ ఖుమిల్ లైల ఇల్లా ఖలీలా. నిస్ఫహు అవిన్ఖుస్ మినుహు ఖలీలా. అవ్జిద్ అలైహి వరత్తిలిల్ ఖుర్ఆన తర్తీలా. (ఖుర్ఆన్ 73 సూర అల్ముజ్జమిల్ 1-4)

అర్థం : ఓ దుప్పటి కప్పుకున్నవాడా! రాత్రిపూట నమాజు చదువుట కోసం నిలబడు. సగం రాత్రి దానికంటే కొంచెం తక్కువ చేసుకో లేదా దానిని మరికొద్దిగా పెంచుకో. ఖుర్ఆన్ను ఆగి ఆగి నింపాదిగా పఠించు.

అబూహురైరా (రజి) వారు ఇలా తెలియజేశారు. మహా ప్రవక్త (స) వారు రాత్రి పూట నమాజు చదువుటకు నిలబడుట వలన ప్రవక్త (స) వారి పాదాలు పొంగిపోయేవి (వాపు వచ్చేసేవి) ఆయనతో “ఓ మహా ప్రవక్త (స) తమరి ముందుగడచిన మరియు రానున్న కాలం నాటి పాపములన్నీ క్షమించబడినను దైవారాధన ఇంతగా చేయుట ఎందుకు? అని ప్రశ్నించగా నాకు ఇంత భాగ్యాన్ని కల్గించిన అల్లాహ్ యొక్క కృతజ్ఞత అర్పించవద్దా అని ఎదురు ప్రశ్నించేవారు. (ఇబ్నెమాజా)

మరో హదీసులో ఇలా చెప్పబడింది.

అసూద్ బిన్ యజీద్ (రజి) ఇలా ఉల్లేఖించారు. నేను ఆయిషా (రజి) వారిని మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారి యొక్క రాత్రిపూట చదివే నమాజు (తహజ్జుద్) గురించి ప్రశ్నించగా ఆమె ఇలా వివరించారు. మహా ప్రవక్త (స) వారు రాత్రి తొందరగా నిద్రపోయేవారు. తరువాత అర్థరాత్రి సమయంలో లేచేవారు. వారికి ఏదైనా అవసరం ఏర్పడితే తమ సతీమణుల వద్దకు వచ్చేవారు అజాఁ పిలుపు వినగానే చటుక్కున లేచేవారు. ఒకవేళ ఆయనకు (జన్బీ) గుసుల్ చేయవలసిన అవసరం ఉంటే గుసుల్ చేసేవారు, లేదంటే వజూ చేసి నమాజు కొరకు మసీదుకు వెళ్ళేవారు.

అబూ అబ్దుల్లాహ్ హుజైఫా బిన్ యమాన్ (రజి) వారు ఇలా వివరించారు. నేను ఒక రోజు రాత్రి మహా ప్రవక్త (స) వారితో నమాజె తహజ్జుద్ చదివాను. నమాజులో మహా ప్రవక్త (సల్లం) వారు సూరా బఖర చదవటం ప్రారంభించారు. అప్పుడు నేను నా మనస్సులో సుమారు

వంద వచనాలు చదువుతారమో అని భావించాను. సూరే బఖరతో రకాతు ముగించలేదు. మరల సూరే నిసా మొదలుపెట్టారు. ఆ సూరా కూడా పూర్తి చేశారు. ఆ తరువాత ఆలె ఇమ్రాన్ సూరా మొదలుపెట్టారు. మహా ప్రవక్త (స) వారు సూరాలను నెమ్మదిగా ఆగి ఆగి చదివేవారు. చదివే సూరాలలో తస్‌బీ సుబహనల్లాహ్ అనేవారు ఎక్కడైనా వేడుకునే వచనమువస్తే వేడుకునేవారు. భయపెట్టే వచనములు లేదా హెచ్చరికలు చేసే వచనములు వచ్చినచోట శరణు, క్షమాపణ కోరేవారు. ఇలా చదివిన తరువాత రుకూ చేశారు. రుకూ సుబ్‌హనరబ్బి యల్ అజీమ్ చదివారు. ఎంతసేపు ఖియామ్ చేసారో అంత సమయం రుకూలో ఉండేవారు. తరువాత సమిఅల్లాహులిమన్‌హమిదః అని రుకూ నుండి లేచి నిలబడేవారు. ఆ తరువాత సజ్‌దా చేసేవారు. సజ్‌దా మరియు ఖియామ్‌లకు సమయాన్ని సమానంగా కేటాయించేవారు. (ముస్లిం 2 పేజి 2667)

**గమనిక: తహజ్జుద్ & ఖయాములైల్ & తరావి నమాజు రకాతుల సంఖ్య 8+3 = 11 మాత్రమే (బుఖారి & ముస్లిం & అబుదావూద్ & తిర్మిజి)**

## ఫజర్ నమాజు తరువాత

ఫజర్ నమాజు చదివిన తరువాత మహా ప్రవక్త (స) వారు అల్లాహ్ నామ స్మరణతో సూర్యోదయం వరకు అక్కడే కూర్చుండిపోయే వారు ఆ తరువాత రెండు రకాతుల నమాజు చదివేవారు.

జాబిర్ బిన్ సుమరహ్ (రజి) ఉల్లేఖనం ప్రకారం మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఫజర్ (ఉదయం) నమాజు చదివిన తరువాత తను నమాజు చదివిన చోటనే కూర్చుని ఉండేవారు. సూర్యుడు పూర్తిగా ఉదయించేవరకు (ముస్లిం)

అనస్ (రజి) వారు ఇలా తెలియజేసారు. ఎవరైతే ఫజర్ నమాజును జమాఅత్‌తో చదివిన తరువాత సూర్యోదయం వరకు అక్కడే కూర్చుని అల్లాహ్ నామస్మరణచేస్తూ ఉండి తరువాత రెండు రకాతుల నమాజు చదివేవారికి ఒక హజ్ మరియు ఉమరాలు చేసినంత పుణ్యఫలం ఇవ్వబడుతుంది. ఇదే విషయాన్ని మహాప్రవక్త (స) వారు మూడుసార్లు నొక్కిచెప్పారు. (తిర్మిజి)

## చాష్త్ నమాజు

సూర్యోదయం అయిన తరువాత సూర్యతాపం మెల్లమెల్లగా పెరగసాగింది. వేడి పెరిగింది. జనులంతా ఎవరి పనులలో వారు నిమగ్నమై ఉన్నారు. అలాంటి సమయంలో కూడా మహా ప్రవక్త (స) వారు ఇంటి అవసరాలు తీర్చిన తరువాత మరలా అల్లాహ్ ఆరాధనలో నిమగ్నమయ్యే వారు అనగా చాష్త్ నమాజు చదివేవారు.

మఆజ్ (రజి) వారు ఇలా తెలిపారు. నేను ఆయిషా (రజి) వారితో మహా ప్రవక్త (సల్లం) వారు చాష్త్ నమాజు చదవేవారా అని అడిగాను. ఆయిషా (రజి) వారు ఆ మహాప్రవక్త (స) వారు చాష్త్ నమాజు నాలుగు రకాతులు చదివేవారు. ఒక్కోసారి అంతకంటే ఎక్కువ రకాతులు చదివేవారు. (ముస్లిం 2 కితాబుల్ ముసాఫిరిన్ 231 పేజి)

మరో హదీసులో ఇలా చెప్పబడింది.

అబుహురైరా (రజి) వారు ఇలా తెలిపారు. మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారు నాకు మూడు విషయాలు ఆచరించమని ఉపదేశించారు. ప్రతీ నెలలో మూడు రోజులు ఉపవాసముండు మరియు చాష్త్ సమయంలో రెండు రకాతులు నమాజు చదువు, అలాగే పడుకునే ముందు వితర్ నమాజు చదువు. (బుఖారి & ముస్లిం2 పేజి 234)

## నఫిల్ నమాజులను ఇంటివద్దనే...

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారి ఇల్లు ఎల్లవేళలా అల్లాహ్ నామస్మరణతో దైవారాధనతో నిండి యుండేది. ఇదే విషయాన్ని మహా ప్రవక్త (స) వారు మనకు ఉపదేశించారు. ఆయన ఏ పని అయిన తను ఆచరిస్తూ ఇతరులకు కూడ బోధించే వారు మీ నమాజులలో కొన్నింటిని (నఫిల్) ఇంటి వద్ద చదవండి ఇంటిని (ఖబరస్తాన్) స్మశానంగా మార్చకండి అని అన్నారు. (బుఖారి)

అల్లామా ఇబ్నే ఖయ్యూమ్ ఈవిధంగా తెలియజేశారు. మహా ప్రవక్త (స) వారు సున్నత్ మరియు నఫిల్ నమాజులను చాలామటుకు ఇంటివద్దనే చదివేవారు. ప్రత్యేకించి మగ్‌రిబ్ యొక్క సున్నత్ నమాజులు.

నఫిల్ నమాజులు ఇంటి వద్ద చదువుట వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అందులో మొదటిది మనము ప్రవక్త (స) విధానాన్ని అనుసరించే వారమవుతాము. ఆయన విధానాన్ని అనుసరించుట మన ధర్మం కూడ అంతేకాకుండా పిల్లలలో, ఇంటిలోని స్త్రీలలో నమాజు పట్ల ఆశక్తి కల్గించే వారమౌతాము. ఖుర్ఆన్ ఇంటిలో పటించుట వలన ఖుర్ఆన్ బోధన జికిర్ జరుగుటవలన ఇంటి నుండి షైతాన్ దూరమౌతుంది. ఇలా ఎన్నో ప్రయోజనాలు ఇంటి వద్ద నఫిల్ నమాజ్ చదువుట వలన పొందవచ్చును.

## పేదరికంలో ఆచరణా విధానం

జీవితంలో ప్రతీ ఒక్కరికి దుఃఖం కలిగే సమయాలు సందర్భాలు వస్తూ వుంటాయి. స్త్రీలైన పురుషులైనా కోరుకున్నది. దొరకనప్పుడు తాము అనుకున్నది సాధించలేకపోయినప్పుడు తమ ఆప్తులకు దూరం అయినప్పుడు ఇలా రకరకాల కారణాలు మనం చెప్పుకుంటూపోతే అంతముండదు. కాని మన దుఃఖానికి మహా ప్రవక్త (స) వారు దుఃఖించడానికి కారణాలలో చాలా వ్యత్యాసం ఉంది. ఆ విషయాలనే మనం ఇప్పుడు తెలుసుకుందాం. ముహమ్మద్ (స) వారు దేవుని యొక్క ప్రవక్త ఆయన కోరుకుంటే ఇహలోక భోగభాగ్యాలు ఆయన ముందు ఉంటాయి. స్వర్గం కూడా ఆయన ముందు ఉంటుంది. అంతేకాదు స్వర్గంలో ఆయన అత్యున్నత స్థానం కూడా కేటాయించబడింది. ఆయన సాధారణ మానవునిలా తల్లడిల్లిపోయేవారు. ఖుర్ఆన్ చదువుతున్న ప్పుడు అల్లాహ్ ఎదుట చేతులు చాచి దు“ఆ” చేసేవారు.

అబ్దుల్లాబిన్ షఖీర్ తన తండ్రి మాజిద్(రజి) నుండి తెలుసుకున్న విషయాన్ని వివరిస్తూ ఇలా తెలిపారు.

నేను మహాప్రవక్త (స) వారితో నమాజు చదువుతున్నాను. మహా ప్రవక్త (స) వారు నమాజులో వెక్కి వెక్కి ఏడుస్తున్నారు. అందువలన ఆయన గుండెల నుండి కుండలో నీళ్ళు కుతకుత మరిగే శబ్దంలా రావటం నేను గమనించాను. (అబుదావూద్)

అబ్దుల్లా బిన్ మసూద్ (రజి) వారు ఇలా తెలిపారు. మహా ప్రవక్త (స) వారు నాతో ఓ మసూద్! (రజి) నాకు ఖుర్ఆన్ చదివి వినిపించు అన్నారు. ఓ మహా ప్రవక్త (స) నేను మీకు ఖుర్ఆన్ చదివి వినిపించడం ఏమిటి? మీపైన ఖుర్ఆన్ అవతరించింది కదా అన్నాను. అంతట ఆయన నాకు ఇతరులు చదువుతుంటే వినడంలో ఆనందం కలుగుతుంది. అప్పుడు నేను సూరా నిసా చదవటం ప్రారంభించాను. అలా చదువుతూ “వజీనా బిక అలాహావులాఇషహీదా” ఆయత్ వరకు వచ్చేసరికి ప్రవక్త (స) వారి వైపు చూశాను. ఆయన కళ్ళు కన్నీటి పరమయ్యాయి. (బుఖారి)

మహా ప్రవక్త (సల్లం) వారి తలవెంట్రుకలలో కొన్ని మెరసిపోయాయి. గడ్డంలో కూడా కొన్ని వెంట్రుకలు నెరసిపోయాయి. అవి మెరవడానికి గల కారణాన్ని మహా ప్రవక్త(స) వారు ఇలా తెలిపారు. అదేదో చదవండి.

అబూబకర్ (రజి) వారు మహా ప్రవక్త (స) వారితో “ఓ ప్రవక్తా (స) మీరు ముసలివారు అయిపోయారు అన్నారు. అది విని మహాప్రవక్త (సల్లం) “నిజమే నన్ను హూద్ మరియు ఖియామ ఇంకా ముర్సిలాత్ మరియు అమ్మా యతాసాఅలూన్, ఇజష్ షమ్సు కువ్విరత్ సూరాలు మసలివాడ్ని చేశాయి” అన్నారు. (తిర్మిజి)

ఈ సురాలలో ప్రళయదినం, లెక్కల ఘడియ గురించి మరియు తీర్పుదినం యొక్క ప్రస్తావన నాలో భయాందోళనలను రేపి నన్ను ఈ స్థాయికి తెచ్చాయి.

## వినయవిధేయతలు

మహా ప్రవక్త (స) వారి వినయ విధేయతలు, సత్ప్రవర్తన, ఇతరులతో మాటతీరు, వ్యవహారశైలి మొ॥వి అత్యుత్తమమైనవి. ఆయన ఆచరణే ఖుర్ఆన్. ఉమ్ముల్ ముమినీన్ ఆయిషా (రజి) వారు మహా ప్రవక్త (స) వారి గురించి ఇలా తెలియజేశారు. మహా ప్రవక్త (స) వారి హృదయం ఖుర్ఆన్ వంటిది మరియు మన ప్రియ ప్రవక్త (స) వారు ఇలా అనేవారు. నేను మంచి నడవడిక సత్ప్రవర్తన స్థాపించడానికి ప్రవక్తగా ఎన్నుకోబడ్డాను. (అహ్మద్)

మహా ప్రవక్త (స) వారి ఎదుట ఆయనను అతిగా పొగిడితే చిరాకు పడేవారు పొగడ్తలు ఆయనకు అసలు ఇష్టం ఉండేవి కావు.

ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) వారు ఇలా తెలియజేశారు. మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఇలా అన్నారు. మీరు నన్ను నా స్థానాన్ని పెంచి పొగడకండి. ఎలా అయితే క్రైస్తవులు మర్యమ్ పుత్రుడైన ఈసాను అతని స్థాయికన్నా అతిగా చేసి పొగిడేవారు. (ఆయనను దేవుని కుమారునిగా) నేను కేవలం దేవుని దాసున్ని మీరు నన్ను దేవుని దాసునిగా మరియు ఆయన ప్రవక్తగా మాత్రమే అభిమానించండి. (అబుదావూద్)

అనస్ (రజి) వారు ఇలా తెలియజేశారు. కొందరు మహా ప్రవక్త (సల్లం) తో ఈవిధంగా అనసాగారు. ఓ దైవ ప్రవక్త (స) మీరు మా అందరికంటే ఉన్నతులు, గొప్ప వంశస్థులు. మా వంశస్థుల నాయకులే కాదు, మా నాయకుని కుమారులు కూడా. ఇది విని మహాప్రవక్త ముహమ్మద్ (స) ఇలా అన్నారు. మీరు నాపై చూపే అభిమానం హద్దులు దాటకూడదు సుమా! లేకపోతే దీనిని ఆసరాగా చేసుకొని నాకు అల్లాహ్ ఇచ్చిన స్థానానికంటే మించిన స్థానాన్ని ఇవ్వమని మిమ్మల్ని షైతాన్ రెచ్చగొడతాడు. నేను అల్లాహ్ దాసుడ్ని, ఆయన ఎన్నుకున్న ప్రవక్తను మాత్రమే. మీ అతి పొగడ్త నాకు ఇష్టముండదు. (నసాయి)

మహా ప్రవక్త (స) ఎన్ని విధాలుగా హెచ్చరించినా నేడు చాలామంది నామ మాత్రం ముస్లింలు ప్రవక్త (స) వారికి అగోచర జ్ఞానము కలదని. లాభనష్టాలు చేకూర్చే శక్తికలదని మన అవసరాలు తీర్చేవారని మరియు మన కోరికలను తీర్చే శక్తి కలదని, ఆయన వసీలాతేనే మన దు"ఆ"లు అంగీకరింపబడుతాయని భావిస్తున్నారు. ఇలాంటి మాటలన్నీ ఖండిస్తూ అల్లాహ్ ఖుర్ఆన్‌లో మహా ప్రవక్త (సల్లం) ను గురించి ఇలా చెప్పాడు.

ఓ ప్రవక్తా! వారికి చెప్పు అల్లాహ్ తలచినంత మాత్రమే తప్ప నేను సయితం నా కోసం లాభంగాని, నష్టంగానీ చేకూర్చుకునే అధికారం నాకు లేదు. నాకే గనుక అగోచర విషయాలు తెలిసివుంటే నేనెన్నో

ప్రయోజనాలు పొంది ఉండేవాణ్ణి. ఏ నష్టమూ నాకు వాటిల్లేది కాదు. నిజానికి నేను విశ్వసించేవారికి హెచ్చరించేవాణ్ణి, శుభవార్తలు అందజేసే వాణ్ణి మాత్రమే. (ఖుర్ఆన్ 7వ సూర, అల్ఆరాఫ్ 188వ వాక్యం)

అనస్ (రజి) వారు ఇలా అన్నారు. సహబా దృష్టిలో మహా ప్రవక్త (స) వారి కంటే అత్యున్నతులు ఎవరు లేరు. వారు మహా ప్రవక్త (స) వారి రాకను గమనించి గౌరవపూర్వకంగా లేచి నిలబడేవారు కారు.

(మహా ప్రవక్త (సల్లం) వారి రాకను గమనించి కూర్చున్నవారు లేచినిలుచుంటే వారిని అలా చేయవద్దని వారించేవారు.) (అహ్మద్)

అనస్ (రజి) వారు ఇలా ఉల్లేఖించారు. ఓ స్త్రీ మహాప్రవక్త (స) వారి వద్దకు వచ్చి మీతో కొంత పని పడింది అన్నది. దానికి మహాప్రవక్త (స) వారు నీవు మదీనాలోని ఏ వీధిలో అయిన నీతో సహకరించటానికి నేను సిద్ధంగా ఉన్నాను అన్నారు. (అబుదావూద్)

అబుహురైరా (రజి) వారు ఈవిధంగా తెలియజేశారు. మహా ప్రవక్త (స) వారు ఇలా అన్నారు. ఒకవేళ నన్ను ఎవరైనా విందుకు ఆహ్వానించి మేక మాంసంలో కాళ్ళు వడ్డించినచో నేను సంతోషంగా విందును ఆరగిస్తాను. అలానే నాకు మేక మాంసంలో నుండి దాని కాలు బహుమానంగా పంపినదాన్ని తప్పక స్వీకరిస్తాను. (బుఖారి)

ప్రతీ కాలంలోని గర్విష్టులకు, అహంకారులకు మహా ప్రవక్త (స) వారి ఈ ప్రవచనము ఎంతో ఉపకరిస్తుంది. ఎందుకంటే అరేబియా దేశంలో మేక కాలు అంటే అతి చిన్న బహుమానం. అందుకే ప్రవక్త (స.అ.స.) ఎంత అల్ప బహుమానమైనా స్వీకరించడానికి సిద్ధంగా ఉండేవారు.

అబ్దుల్లా బిన్ మసూద్ (రజి) వారు ఈవిధంగా ఉల్లేఖించారు. మహా ప్రవక్త (స) వారు ఇలా అన్నారు. ఏ వ్యక్తిలో రవ్వంత గర్వం ఉన్నట్లైతే అతడు స్వర్గంలో ప్రవేశించడు. (ముస్లిం)

అబుహురైరా (రజి) వారు ఇలా వివరించారు. మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారు ఇలా తెలిపిరి. ఓ వ్యక్తి తనకు నచ్చిన దుస్తులు ధరించి తలను నున్నగా దువ్వుకుని గర్వంగా ఫోజులు కొడుతూ

నడవసాగాడు. అంతలోనే అల్లాహుతఆల వాడ్ని భూమిలోనికి అణగ ద్రొక్కాడు. వాడు ప్రళయదినం వరకు భూమిలోకి అణిచి వేయబడతాడు. (బుఖారి)

## సేవకులతో వ్యవహరించే తీరు

మహా ప్రవక్త (స) వారు నౌకరులతో, సేవకులతో వ్యవహరించ వలసిన తీరును ఇలా వివరించారు.

మీ సేవలో ఉన్న మీ సోదరులకు మీరు ఏది భుజిస్తారో అదేవారికి పెట్టండి మీరు ఎలాంటి దుస్తులు ధరిస్తారో, వారికి కూడా అలాంటివే ఇవ్వండి వారు చెయ్యలేనంత కష్టమైన పనిని అప్పగించకండి ఒకవేళ అలాంటి పని అప్పగించినట్లయితే వారికి మీ సహకారాన్ని అందించండి (సహాయపడండి). (ముస్లిం)

అనస్ (రజి) వారు మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారి గురించి ఇలా వివరించారు. నేను మహాప్రవక్త (స) వారి సేవలో పది సంవత్సరాలపాటు గడిపాను. ఆయన నన్ను ఏనాడు ఉఫ్ అని కూడా మందలించలేదు. ఏదైనా పొరపాటు పని చేసినా ఇలా ఎందుకు చేస్తావని అనేవారు కాదు. ఏనాడైనా ఆయన చెప్పిన పని చేయనప్పుడు కూడా ఈ పని ఎందుకు చేయలేదు అని అడిగేవారు కాదు.

(ముస్లిం 4, పేజి 29 & అబుదావూద్-3, 697 పేజి)

అనస్ (రజి) వారు మహా ప్రవక్త (స) వారి వద్ద కొన్ని రోజులో, కొన్ని నెలలో కాదు, పది సంవత్సరాల పాటు సేవకునిగా ఉన్నారు. ప్రతి మనిషి యొక్క జీవితంలో కష్టసుఖాలతో పాటు చిరాకు, విసుగు కల్గించే సమయాలు సందర్భాలు వస్తూ వుంటాయి. అలాంటి సమయాలలో కూడా మహా ప్రవక్త (స) వారు తన సేవకుల పట్ల ఎలాంటి చిరాకు కనపరిచేవారు కాదు. వారికి అత్యుత్తమ సలహాలు ఇచ్చేవారు. ఎంతో అభిమానంతో ఆదరించేవారు.

అనస్ (రజి) వారు ఇలా తెలిపారు. నా తల్లిదండ్రులు నన్ను మహా ప్రవక్త (స) వద్దకు తీసుకొని వెళ్ళి "ఓ మహా ప్రవక్త (స) అనస్

(రజి) మీ యొక్క సేవకుడు వాడి గురించి దు'ఆ' చేయండి" అని అన్నారు. అంతట ప్రవక్త (స) వారు ఓ అల్లాహ్ నీవు ఇతని యొక్క సంతానములో సంపదలో సంవృద్ధిని కల్గించు ఏదైతే ఈతనికి నీవు ఒసంగుతావో అందులో బరకత్ (సంవృద్ధి) ప్రసాదించు. (బుఖారి)

మహా ప్రవక్త (స) వారు ఎంతో ఉన్నత స్థానంలో ఉండి కూడా తన క్రింది వారిపై, భార్యలపై, పనివారలపై మరియు సహచరులపై ఏనాడూ దురుసుగా ప్రవర్తించలేదు. వారిని ఎప్పుడూ కించపరచలేదు, కొట్టడంకాని బాధించడం కాని చేయలేదు. కఠినంగా కూడా వ్యవహరించలేదు.

మహా ప్రవక్త (స) వారు ఇతరులను క్షమించే గుణాన్ని దయచూపే తత్వాన్ని అలవర్చుకోమని బోధించేవారు.

అల్లాహుతఆలా దయచూపే వాడు క్షమించేవాడు ప్రతీ విషయంలో మృదువుగా వ్యవహరించే వాడంటే అల్లాహ్ ఇష్టపడతాడు. (బుఖారి)

## అతిథి మరియు బహుమతి

మనిషి సమాజంతోను, కుటుంబంతోను, ఇరుగు పొరుగువారితోను అలానే స్నేహితులతోను కలిసిమెలసి జీవనం సాగించాల్సి ఉంటుంది. ఈ జీవనంలో బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా ఈ బంధాలలో ప్రేమాభిమానం విరబూస్తుంది, మనుష్యుల మధ్య ఆప్యాయత అను కొత్త చిగురు పూస్తుంది మరియు ఈర్ష్యా ద్వేషాలనుండి విముక్తి కలుగుతుంది. దీనితో మానవ కళ్యాణం సాధ్య పడుతుంది.

ఉమ్ముల్ మూమినీన్ అయిషా (రజి) ఇలా తెలిపారు. మహా ప్రవక్త (స) వారు బహుమతులను స్వీకరించేవారు. దానికి బదులు ఇచ్చేవారు. (బుఖారి)

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఇలా వివరించారు. ఏ వ్యక్తి తీర్పు దినంపై విశ్వాసముంచుతాడో అతడు అతిథిని సత్కరించాలి. అతిథిని ఒక పగలు రాత్రి అంటే ఒకరోజు సత్కరించినా సరిపోతుంది. మరియు

మూడు రోజుల పాటు సత్కరించినట్లైతే మరి ఉన్నతమైనది మూడు రోజుల తరువాత అతిథి తనను సత్కరించేవారిని ఇబ్బంది కలిగించరాదు. ఒకవేళ మూడు రోజులకంటే ఎక్కువరోజులు అతిథిని సత్కరించిన అది (సదఖా) దానంగా పరిగణించబడుతుంది. (బుఖారి 7 హ॥ 6019 పేజి 440)

సుహైల్ బిన్ సాద్ (రజి) వారు ఇలా తెలిపారు. ఓ స్త్రీ మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారి కొరకు తాను అల్లిన దుప్పటిని బహూకరించింది. దానిని మహాప్రవక్త (సల్లం) వారు కప్పుకున్నారు. ఆ సమయంలో ఆయనకు దుప్పటి ఎంతో అవసరం దానిని కప్పుకుని బయటకు వెళ్ళారు. మార్గంలో ఓ వ్యక్తి కనబడి దుప్పటి చాలా బాగుంది దానిని నాకు ఇవ్వండి అన్నాడు. దానిని మహాప్రవక్త (స) అతడికి ఇచ్చేశారు. అంతట సహబాలు ఆ వ్యక్తిని మందలించారు. ప్రవక్త (స) వారికి ఎంతో అవసరమున్న ఇతరులు అడిగితే కాదనలేదు. నీవు దుప్పటి అడిగి చాలా తప్పు చేశావు అన్నారు. అప్పుడు ఆ వ్యక్తి ఇది నేను కప్పుకోవడానికి తీసుకోలేదు. నా మరణాంతరము దీనిని నా కఫన్‌గా ఉపయోగించుట కొరకు అడిగి తీసుకున్నాను అని బదులిచ్చాడు ఆ వక్తి.

సుహైల్ (రజి) వారు ఇలా అన్నారు. అతడు ప్రవక్త (స) వారి వద్ద తీసుకున్న ఆ దుప్పటి కఫన్‌గానే ఉపయోగపడింది. (బుఖారి)

హకీమ్ బిన్‌హజామ్ (రజి) వారు ఉల్లేఖించారు. నేను మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారిని కొంత (ధనం) అడిగాను ఆయన ఇచ్చారు. మరలా అడిగాను ఆయన మరికొంత ఇచ్చారు. మూడోసారి కూడా అడిగాను. మరికొంత ఇచ్చి ఇలా అన్నారు. ఓ హకీమ్ ఈ ధన సంపద పచ్చనిది మరియు కమ్మనిది కాని దీనిని ఎవరైతే దానధర్మాలయందు ఉపయోగిస్తారో ఆ సంపద తమకు మేలుచేస్తుంది, సంతృప్తినిస్తుంది మరియు సంవృద్ధికి తోడ్పడుతుంది. మరియు ఎవరైతే తన సంపదపట్ల పిసినారి తనంతో వ్యవహరిస్తారో వారికి సంతృప్తి ఉండదు, సంవృద్ధి ఉండదు, ఎంత తిన్నా తృప్తిచెందక అసంతృప్తిగానే జీవిస్తారు. ఇచ్చేవాని చేయిపైన ఉంటుంది. పుచ్చుకునే వాని చేయి క్రింద ఉంటుంది. పుచ్చుకునేవానికన్నా ఇచ్చేవాడే మేలైనవాడు. (బుఖారి)

జాబిర్ (రజి) వారు ఇలా తెలిపారు. మహాప్రవక్త ముహమ్మద్ (స) వారిని ఎదైనా అడిగితే అది ఉంటే ఆయన కాదనే వారు కాదు. (బుఖారి)

మహా ప్రవక్త (స) వారు తనవద్దకు వచ్చిన వారితో ఎంతో అప్యాయంగా పలకరించేవారు. చిరునవ్వుతో మాట్లాడేవారు. ఆయన కనబరచిన ఆప్యాయత వల్ల ప్రవక్త (స) వారికి మనమెంతో దగ్గరయ్యామన్న అనుభూతి ఆనందం పొందేవారు.

జరీరా బిన్ అబ్దుల్లా(రజి) ఇలా తెలిపారు. మహా ప్రవక్త (స) వారు నన్ను ఏనాడూ తన వద్దకు రావటానికి నిరాకరించలేదు. నేను సలాం చేస్తే చిరునవ్వుతో సలాంకు జవాబు చెప్పేవారు, పలకరించేవారు. (బుఖారి)

అబ్దుల్లాబిన్ అల్‌హారిస్ (రజి) వారు ఇలా అన్నారు. మహా ప్రవక్త (సల్లం) వారు చిరునవ్వినంతగా మరెవరిని నేను చూడలేదు. (తిర్మిజి)

మహా ప్రవక్త (స) వారు ఇలా అన్నారు.నీ తోటి (ముస్లిం) సోదరుడ్ని చూచి చిరునవ్వుతో పలకరించుట కూడా దానం చేసినంత పుణ్యం లభిస్తుంది. (తిర్మిజి)

అనస్ (రజి) వారు మహా ప్రవక్త (స) వారి గురించి వివరిస్తూ ఇలా అన్నారు. ఆయనలాంటి దయగలవార్ని, స్నేహశీలిని, దాతృ హృదయం కలవార్ని నేను ఏనాడూ చూడలేదు. ఎవరైనా ఆయన వద్దకు వచ్చి ఏదైనా అడిగినప్పుడు లేదా ప్రశ్నించినప్పుడు ఆ వ్యక్తి మాటలను పూర్తిగా వినేవారు, ముఖాన్ని ఏమాత్రం ప్రక్కకు తిప్పుకునేవారు కాదు. ప్రశ్నించే వ్యక్తి తనంతట తాను ప్రక్కకు తిప్పుకునే వరకు వానిపై దృష్టిసారించేవారు. అలానే మహాప్రవక్త (సల్లం) వారి చేయి ఎవరైన పట్టుకుంటే ఆయన కూడా ఆ వ్యక్తి చేయిపట్టుకునేవారు. అవతలి వ్యక్తి ఆయన చేయిని వదలేవరకు మహాప్రవక్త (స) వారు తను విడిచిపెట్టేవారు కాదు.

మహా ప్రవక్త (స) వారు తన వద్దకు వచ్చిన అతిథులను ఎంత గౌరవించేవారో ఏదైనా ఇస్లాం ధర్మానికి విరుద్ధంగా ఏదైనా విషయం గమనిస్తే వెంటనే మందలించేవారు.

అబ్దుల్లా బిన్ అబ్బాస్ (రజి) వారు ఇలా ఉల్లేఖించారు. మహా ప్రవక్త (స) వద్దకు ఓ వ్యక్తివచ్చాడు. ఆయన చేతి వ్రేలుకి బంగారపు ఉంగరం ఉండటం ప్రవక్త (స) వారు గమనించారు. వెంటనే దానిని తీసి అవతల పడేశారు. ఆ తరువాత ఇలా అన్నారు మీలో ఎవరైనా నరకాగ్నిని కోరుకుంటారో వారే బంగారపు ఉంగరాన్ని ధరిస్తారు. (ముస్లిం)

## పిల్లల పట్ల మహా ప్రవక్త (స) తీరు

సాధారణంగా ఉన్నత స్థానాలలో ఉన్నవారు చిన్నపిల్లలను అంతగా పట్టించుకోరు. కొందరైతే తమ కన్న బిడ్డలను పట్టించుకోలేనంత బిజీ జీవితాన్ని గడుపుతుంటారు. మహా ప్రవక్త ముహమ్మద్ (స) సర్వమానవాళికి ఇస్లాం ధర్మ బోధ చేసే బృహత్తరమైన బాధ్యత కలిగిన వ్యక్తి "ప్రవక్తల కంటే బాధ్యతగల వ్యక్తులు ఈ ప్రపంచంలో ఎవరూ ఉండరు" అనడం అతిశయోక్తికాదు. అయినా మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు చిన్న పిల్లలతో వ్యవహరించిన తీరు గమనించినట్లైతే ఆయనకు పిల్లలంటే ఎంతో ప్రేమ అప్యాయత అన్న విషయం అర్థం అవుతుంది.

అనస్ (రజి) వారు ఇలా తెలియజేశారు. మహా ప్రవక్త (స) వారు తన కుమారుడైన ఇబ్రాహిమ్‌ను తమ ఒడిలోనికి తీసుకుని ముద్దాడారు. (బుఖారి)

తన పిల్లలనే కాదు మహాప్రవక్త (స) వారు ఇతరుల పిల్లలతో కూడ ఇలానే వ్యవహరించేవారు. అస్‌మా బిన్‌తే అమీస్ (రజి) వారు ఇలా తెలిపారు. మహా ప్రవక్త (స) వారు మా ఇంటికి వచ్చారు. జాఫర్ (రజి) వారి పిల్లలను దగ్గరకు పిలిచారు. వాళ్ళని కౌగలించుకున్నారు. అప్పుడు ఆయన కళ్ళు చెమ్మగిల్లాయి. అప్పుడు నేను ఓ మహాప్రవక్త (సల్లం) జాఫర్ (రజి) వారి నుండి ఏమైనా కబురు వచ్చిందా అని అడిగాను.

'హా' జాఫర్ (రజి) వారు ధర్మయుద్ధంలో షహాదత్ (వీర మరణం) పొందాడు అని అన్నారు. అది విని మేమంతా రోధించసాగాము. ప్రవక్త (స) వారు ఇంటినుండి వెళుతూ తన సహచరులతో ఈరోజు జాఫర్ (రజి) ఇంటివారి కోసం భోజనాన్ని పంపండి. ఎందుకంటే వారి దుఃఖం వారి బాధ ఈరోజు వారిని వంట ఏర్పాటు చేసుకోనివ్వదు అనిచెప్పి వెళ్ళిపోయారు.

(తిర్మిజి / ఇబ్నెమాజా)

కొందరు ముస్లింలు యుద్ధంలో వీర మరణం (షహీద్) పొందారు. వారి మరణం పట్ల మహాప్రవక్త (స) వారు కన్నీళ్ళు పెట్టుకున్నారు. అది గమనించిన ఉబాదా (రజి) ఓ ప్రవక్త (స) ఏమిటి మీరు కంటతడిపెట్టు కుంటున్నారు అని అడిగారు. ఈ ప్రేమాభిమానాలను ప్రకృతిపరంగా అల్లాహ్‌యే మనిషి హృదయంలో పొందుపర్చాడు.

మహా ప్రవక్త (స) వారు తన కుమారుడు ఇబ్రాహీమ్ చనిపోయి నప్పుడు కంటతడి పెట్టుకున్నారు. అదిచూసిన అబ్దుర్ ర్రహమాన్ బిన్ ఔఫ్ (రజి) ఓ మహాప్రవక్త (స) మీ కంట కన్నీరా? ఈ విషయమై మీరు ఏడుస్తున్నారా? అని అడిగారు. అంతట ప్రవక్త (స) వారు (ఓ ఇబ్నె ఔఫ్ ఇది కరుణ) మరల ఆయన కన్నీళ్ళపరమయ్యాయి. తరువాత ఇలా అన్నారు. కన్ను శోకిస్తుంది, హృదయం దుఃఖిస్తుంది అయినా మేము "నోటితో అల్లాహ్ తలచినది, ఇష్టపడినది మాత్రమే జరుగుతుంది" అని మాత్రమే పలుకుతాము. ఇబ్రాహీమ్ మనలను విడిచివెళ్ళుట మనలను బాధిస్తుంది అని అన్నారు. (బుఖారి)

అనస్ (రజి) వారు దారిలో చిన్నపిల్లలు తారసపడితే వారికి సలాం చెప్పేవారు. మరియు ఇలా తెలియజేసేవారు "మహాప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారు ఇలానే చేసేవారు" అనేవారు. (బుఖారి & ముస్లిం)

సాధారణంగా పిల్లలు అల్లరి చేస్తూ వుంటారు. కొందరు అయితే చెప్పిన మాట వినరు. అలాంటి వారిపట్ల కూడా ప్రవక్త (స) వారు ఏనాడు కసురుకోవడం కాని కోపగించుకోవటం గాని చేయలేదు. ఆయిషా (రజి) వారు ఇలా వివరించారు. మహా ప్రవక్త (స) వారి వద్దకు పసిపిల్లలను

తెచ్చేవారు. ఆయనతో దు“ఆ” చేయించేవారు. ఒకసారి ప్రవక్త (స) వారి వద్దకు ఓ పసిపిల్లవాడ్ని తెచ్చారు. ఆ పిల్లవాడు ప్రవక్త(స) వారి దుస్తులపై మూత్రం పోసేశాడు. అప్పుడు మహాప్రవక్త (స) వారు నీళ్ళు తెప్పించుకొని మూత్రం పడినచోట నీళ్ళు చల్లుకున్నారు. ఆ దుస్తులను ఉతకలేదు.

(బుఖారి)

మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారు చిన్న పిల్లలతో సరదాగా అడుకునేవారు.

అబుహురైరా (రజి) వారు ఇలా ఉల్లేఖించారు. మహా ప్రవక్త (సల్లం) వారు హసన్ బిన్ అలీ (రజి) వారితో ఆటలు ఆడేవారు. అప్పుడు హసన్ (రజి) వారు తన నాలుకను బయటకు తీసినప్పుడు దాని ఎర్రదనాన్ని చూసిన ప్రవక్త (స) వారు చిరునవ్వు నవ్వేవారు.

అనస్ (రజి) వారు ఇలా ఉల్లేఖించారు. మహా ప్రవక్త (సల్లం) వారు ఉమ్మె సల్మా (రజి) యొక్క కుమార్తె జైనబ్‌తో ఆడుకునేవారు మరియు ఆమెను ఓ జువైనబ్ యా జువైనబ్ అని మాటిమాటికి పిలిచేవారు (జువైనబ్ అంటే చిన్న జైనబ్ అని అర్థం) (అల్‌జామఇ)

మహా ప్రవక్త (స) వారు నమాజులో ఉన్నప్పుడు కూడా చిన్న పిల్లలు మధ్యలో వస్తే వారిని ఎత్తుకునేవారు.

మహాప్రవక్త (స) వారు నమాజులో ఉండగా ప్రవక్త (స) వారి మనుమరాలు అమామ బిన్‌తే జైనబ్ అబుల్‌ఆస్ (రజి) వారి కుమార్తె నమాజు చదువుతుండగా మధ్యలో వస్తే ఎత్తుకునేవారు. సజదా చేసేటప్పుడు క్రింద కూర్చోబెట్టేవారు. (బుఖారి / ముస్లిం)

ముహమ్మద్ బిన్ అమ్మ్రబఅ (రజి) వారు ఇలా ఉల్లేఖించారు. మహాప్రవక్త (స) వారు నాతో చతుర్లాడిన సంగతి ఇంకా గుర్తుంది. ఆయన మా ఇంటిలోని నూతిలో నుండి ఒక బకెట్ (డోల్) నిండా నీళ్ళు తోడి నా ముఖముపై చల్లేవారు. అప్పుడు నా వయస్సు ఐదు సంవత్సరాలు (బుఖారి / ముస్లిం)

ఇబ్నె అబ్బాస్ (రజి) వారు ఇలా ఉల్లేఖించారు. నేను మహా ప్రవక్త (స) వారి వెనుక కూర్చొని ప్రయాణిస్తుండగా ఆయన నాతో ఓ పిల్లవాడా నీకు కొన్ని మాటలు చెప్పనా? అన్నారు. "నీవు అల్లాహ్ ఆజ్ఞలను కాపాడు. అల్లాహ్ నిన్ను కాపాడుతాడు. అల్లాహ్ ఆజ్ఞలను పాటించినట్లు అయితే అల్లాహ్ మనవైపు దృష్టిసారిస్తాడు. వేడుకుంటే కేవలం అల్లాహ్‌నే వేడుకో మరియు సహాయం కోరుకుంటే అల్లాహ్‌నే సహాయం చేయమని వేడుకో" అని తెలియజేసారు. (తిర్మిజి)

## వీరత్వము, సహసశీలత, క్షమాగుణము

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు న్యాయస్థాపన కొరకు దౌర్జన్యకారుల నుండి అమాయకులను, అభాగ్యులను రక్షించుట కొరకు దైవాజ్ఞలను కాలరాసిన వారిమీద, మానవత్వాన్ని మంటగలిపిన వారిమీద ఎదురు తిరగడం ఎలానో మహాప్రవక్త (స) ఆచరించి చూపారు.

ఉమ్ముల్ మూమినీన్ ఆయిషా (రజి) వారు ఇలా వివరించారు.

మహాప్రవక్త ముహమ్మద్ (స) వారు ధర్మయుద్ధంలో తప్ప మరెక్కడా, ఎప్పుడూ, ఎవ్వరిపైనా చేతులెత్తలేదు. తన భార్యపైగాని తన సేవకులపైన గాని, తనపై దౌర్జన్యం చేసిన వారిపై కూడా ప్రతీకారం తీర్చుకోలేదు. అల్లాహ్ ఆజ్ఞను ఉల్లంఘించిన వారిపై అల్లాహ్ ఆజ్ఞానుసారం చర్య తీసుకునేవారు. (అహ్మద్)

అనస్ (రజి) వారు ఈవిధంగా వివరించారు. నేను మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారితో కలిసి వెళుతున్నాను. ఆయన లావుపాటి అంచులుగల నజరాన్ దుప్పటి కప్పుకుని ఉన్నారు. ఇంతలో అక్కడకు ఓ మూర్ఖుడు వచ్చి మహా ప్రవక్త (స) వారు కప్పుకున్న దుప్పటి అంచు పట్టుకుని గట్టిగా లాగసాగాడు. అలా లాగడం వలన ప్రవక్త (స) వారి మెడపై ఎర్రగా కందిపోయిన గుర్తును గమనించాను. ఆ మూర్ఖుడు దుప్పటిలాగుతూ ఓ ముహమ్మద్ (స) నీ వద్ద గల అల్లాహ్ సొమ్ములో నుండి నాకు కూడా ఇవ్వు అని అడిగారు. ప్రవక్త (స) వారు అతనివైపు చిరునవ్వుతో చూస్తూ అతనికి కొంత సొమ్ము ఇచ్చారు. (బఖారి)

మహా ప్రవక్త (సల్లం) వారు గజవ హున్ నైన్ నుండి తిరిగి వస్తుండగా ఓ మూర్ఖుడు మహా ప్రవక్తను వెంబడిస్తూ తనకు కొంత ధనం ఇవ్వమని అడగసాగాడు అలా వస్తు ఉండగా ఓ చెట్టుకు ప్రవక్త (స) వారు కప్పుకున్న దుప్పటి చిక్కుకున్నది. నా దుప్పటి తిరిగి ఇవ్వండి. మీకు నేను పిసనారిని అవుతానన్న భయం ఉందా? దైవసాక్షిగా చెబుతున్నాను. దుప్పటి అల్లడానికి ఉపయోగించిన దూది పింజ అంత సొమ్ము అయినా నా వద్ద ఉంటే దాన్ని మీలో పంచిపెడతాను. నన్ను పిసనారి, సోమరిపోతు, అసత్యవాదిగా పరిగణించవద్దు అని ప్రవక్త (స) అన్నారు.

అబుహురైరా (రజి) వారు ఇలా ఉల్లేఖించారు. ఓ పల్లెటూరి మొద్దు మస్జిదే నబవిలో మూత్రం పోయసాగాడు. మేము అతన్ని వారించబోయాము, కొట్టే ప్రయత్నము చేశాము. అంతలో మహా ప్రవక్త (స) వారు మమ్మల్ని “అతనిని ఏమి అనకండి దానిపై బకెట్ నీళ్ళు కుమ్మరించండి” అన్నారు. చూడండి నేను ఇతరులపై కఠినంగా వ్యవహరించుటకు పంపబడలేదు. (బుఖారి)

ఆయిషా (రజి) వారు ఇలా ఉల్లేఖించారు. ఒకసారి నేను మహా ప్రవక్త (స) వారితో ఓ మహాప్రవక్త (స) మీపై ఉహద్ యుద్ధ దినం కంటే కష్టం కల్గించిన రోజు ఏదైనా వుందా అంతకంటే బాధ కల్గించిన విషయం మరేదైనా మీపై సంభవించిందా? అని ప్రశ్నించగా ఆయన ఇలా వివరించారు నేను నీ వర్గము వారితోనే ఎక్కువగా బాధలు అనుభవించాను. నన్ను ఎక్కువగా బాధించిన విషయం ఉఖ్‌బారోజు జరిగినది. నేను అబ్దుయాలైల్ బిన్ అబ్దుకలాల్ యొక్క కొడుకుకి ఇస్లాం గురించి నేను దేవుని ప్రవక్తను అన్న విషయం వివరించగా వాడు నా మాట వినలేదు సరికదా నా ముఖంపై రాళ్ళు విసరసాగాడు.

నేను సొమ్మసిల్లిపోయాను. నాకు మెళుకువ వచ్చేసరికి నేను ఖురాష ఆలిబ్ ప్రాంతంలో ఉన్నాను. అప్పుడు తలపైకి ఎత్తిచూడగా ఓ మేఘం నాకు నీడ నివ్వసాగింది. అందులో జిబ్రయిల్ (అలై) వారు ఉన్నారు. నాతో జిబ్రయిల్ (అలై) ఇలా అన్నారు. నీ వర్గం వారు నీతో ఏమన్నారో

ఏమని సమాధానం చెప్పారో అల్లాహ్ విన్నాడు. మరియు కొండలను కం(ట్రోలు చేసే దేవతలను నీ వద్దకు పంపాడు నీవు ఏది ఆజ్ఞాపిస్తే అది ఆ విధంగా వాళ్ళు నడుచుకుంటారు. తరువాత ఆ కొండలకు సంబంధించిన దేవదూతలు నాకు సలాం చేసి ఇలా అన్నారు ఓ ముహమ్మద్ (స) అల్లాహ్ మీ వర్గం వారు నీ ప్రాంతం ప్రజలు చెప్పిన మాటలు విన్నాడు. నేను కొండల దేవదూతను నన్ను సృష్టికర్త అయిన అల్లాహ్ నీవద్దకు పంపాడు. ఎందుకంటే నీ ఆజ్ఞ పాలన చేయుటకొరకు. నీవు ఆజ్ఞపించి నట్లయితే మక్కా యొక్క రెండు కొండల మధ్య వారిని నలిపివేస్తాను. మహా ప్రవక్త (స) వారు ఆ దేవదూతతో ఇలా అన్నారు. "వారి సంతానంలో నుండి అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించేవారు, ఆయనతో ఎవ్వరిని సాటి కల్పించని వారు వస్తారని నాకు విశ్వాసం ఉంది."(ముత్త ఫిఖ్ అలైహి)

ఖురాన్ షఅలిబ్ మక్కాకు రెండు మంజిల్‌ల దూరంలో ఉంది. నజద్ నుండి వచ్చినవారు ఇక్కడే ఇహ్రామ్ కట్టుకుంటారు.

అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) వారు ఇలా తెలియజేశారు. మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారు ఓ ప్రవక్త గురించి వివరిస్తూ ఇలా తెలిపారు. ఆయనను తన ప్రాంత ప్రజలు రాళ్ళతో కొట్టి ముఖమంతా రక్తమయం చేసారు. ఆయన తన రక్తమయం అయిన ముఖాన్ని తుడుచు కుంటూ ఇలా దు'ఆ' చేయసాగాడు. ఓ అల్లాహ్ నా ప్రజలను మన్నించు వారు అమాయకులు. (బుఖారి & ముస్లిం)

ఓరోజు మహాప్రవక్త ముహమ్మద్ (స) వారు తన సహచరులతో కలిసి ఓ జనాజా వద్దకు వచ్చారు. అక్కడ జైద్ బిన్ సఅయ అను యూదుడు అక్కడకు వచ్చాడు. ఇంతకుముందు ప్రవక్త (స) వారు అతని వద్ద కొంత కర్జూరము అప్పుగా తీసుకున్నారు. వాడు తిన్నగా ప్రవక్త (స) గారి చొక్కా పట్టుకుని తన బాకీ తీర్చమని కోపంతో ప్రవక్త (స) వారిపై దుర్భాషలాడ సాగాడు అక్కడే ఉన్న ఉమర్ (రజి) ఆ దృశ్యాన్ని చూసి కోపంతో రగిలిపోయారు. వాడితో ఓ దైవ ద్రోహి నాకళ్ళ యెదుట ప్రవక్త (స) వారితో నీవు వ్యవహరించేతీరు చూస్తుంటే అల్లాహ్ సాక్షిగా నీ తల

నీ మొండం నుండి వేరు చెయ్యాలన్నంత కోపం వస్తుంది. ప్రవక్త (స) వారు నన్ను ఎక్కడ తప్పుగా, తొందరపాటుగా వ్యవహరించానని భావిస్తారని ఆలోచిస్తున్నాను అన్నారు ఉమర్ (రజి) మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఉమర్ (రజి)తో ఓ ఉమర్ (రజి) శాంతించు ఆతనిని దండించుట మన విధానం కాదు. నేను తీసుకున్నది తిరిగి ఇవ్వడంలో మంచి విధానాన్ని అవలంభించాలి ఓ ఉమర్ (రజి) అతనిని తీసుకువెళ్ళి వారిని ఇవ్వవలసిన దానికంటే 20 సాలు కర్జూరములు అధికముగా ఇవ్వండి అని ఆజ్ఞాపించారు. అప్పుడు ఉమర్ (రజి) వారు (యూదుడైన) జైద్‌కు ఇవ్వవలసిన దానికంటే 20 సాలు అధికంగా ఇస్తుంటే అతడు ఓ ఉమర్ (రజి) నాకు ఇవ్వవలసిన దానికంటే అధికంగా ఇస్తున్నారేంటి అని అడిగారు. ఉమర్ (రజి) వారు నీ పట్ల నేను తప్పుగా ప్రవర్తించినందుకుగాను మహా ప్రవక్త (స) వారు నీకు ఇవ్వవలసిన దానికంటే అధికం ఇవ్వమన్నారు అన్నారు. అంతట జైయిద్ (యూదుడు) ఓ ఉమర్ (రజి) నన్ను గుర్తుపట్టావా అని అడిగాడు. ఉమర్ (రజి) నీవు ఎవరు? జైద్: నేను జైద్ బిన్ సఅయ్‌ను

ఉమర్ (రజి) : ఓ నీవు విద్వాంసుడివే కదా?

జైద్ : అవును నేను విద్వాంసుడను.

అమర్ (రజి) : అయితే నీవు మహాప్రవక్త (స) వారితో ఈవిధంగా ఎందుకు ప్రవర్తించావు.

జైద్ : నేను ఎప్పుడైతే మహా ప్రవక్త (స) వారిని చూశానో అప్పుడే నేను ఆయనలో దైవ ప్రవక్త లక్షణాలున్నాయని గుర్తుపట్టాను. ఆయన రెండు విషయాల పట్ల నాకు కొంత సందేహం కల్గింది. వాటిని కూడ పరీక్షించ దలిచాను. అందులో ఒకటి ఆయన గారు చాలా తెలివిగా వ్యవహరిస్తారా? మూర్ఖంగా ప్రవర్తించే వారితో కూడ మృదువుగా వ్యవహరించి సమస్యను పరిష్కరించేతత్వం కూడ కల్గి ఉన్నారా? అని తెలుసుకోవడానికే మహా ప్రవక్త (స) వారితో నేను అలా ప్రవర్తించాను. కారణం ఇప్పుడు నాకు మహా ప్రవక్త (స) పై పూర్తి విశ్వాసం కల్గింది. అల్లాహ్‌ను పోషకుడుగా, పాలకుడిగా విశ్వసించుచున్నాను. ఇస్లాం ధర్మాన్ని అంగీకరిస్తున్నాను.

ముహమ్మద్ (సల్లం) వారిని దేవుని ప్రవక్తగా అంగీకరించుచున్నాను. నా సగభాగం ఆస్తిని మహాప్రవక్త (స) వారు అనుచర సమాజం కోసం ఇస్తున్నాను. అది విని ఉమర్ (రజి) వారు నీ ఆస్తి ముహమ్మద్ (స) వారి అనుచర సమాజానికి ఏమాత్రము సరిపోదు అన్నారు. అలా అయితే నా ఆస్తి ముహమ్మద్ (స) వారి అనుచర సమాజంలో కొందరికి విరాళంగా ఇస్తున్నాను అని జైద్ అన్నారు.

తరువాత ఆ యూదుడు మహాప్రవక్త (స) వారి వద్దకు వచ్చాడు కలిమా షహదత్ చదివాడు. "అష్హదుఅల్లాఇలాహ ఇల్లల్లాహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వరసూలుహు."

నేను సాక్ష్యం ఇస్తున్నాను. అల్లాహ్ తప్ప పూజకు అర్హులు ఎవ్వరూ లేరు, ముహమ్మద్ (స) వారు అల్లాహ్ యొక్క దాసుడు మరియు ప్రవక్త అని. (హకీమ్)

## మహా ప్రవక్త (స) వారి భోజనం చేసే తీరు

సమాజంలో పెద్దలుగా చలామణి అయ్యేవారు ఇళ్ళలో రోజూ విందులు, ఆర్భాటాలతో రోజూ బిజీ బిజీగా ఉంటారు. రకరకాల వంటకాలతో సందడి సందడిగా ఉంటుంది కాని జగత్ ప్రవక్త అయిన ముహమ్మద్ (స) వారి ఇంటి వంటకాల విషయానికివస్తే ఆ మహనీయుని నిరాడంబరమైన జీవితం గురించి మనకు అర్థం అవుతుంది. అనస్ (రజి) వారు ఇలా తెలియజేసారు. మహాప్రవక్త (స) వారి ఇంట ఎప్పుడు ఒకేరోజు రెండుపూటల మాంసం రొట్టే వండేవారు కాదు. తినే సామాగ్రి తక్కువ తినేవారు అంటే మహాప్రవక్త (స) వారు ఎక్కువగా అర్ధాకలితోనే గడిపేవారు అన్నమాట. (తిర్మిజి)

ఉమ్ముల్ మూమినీన్ ఆయిషా (రజి) ఇలా తెలిపారు. మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారి ఇంటివారము ఎప్పుడు రెండురోజులు వరుసగా జొన్న రొట్టెలు తిని ఎరుగము. (ముస్లిం)

మరో హదీసులో ఇలా చెప్పబడింది.

మహా ప్రవక్త (స) వారి ఇంటివారు మదీనా వచ్చిన తరువాత మూడేసి రోజులు వరుసగా గోధుమరొట్టెల కడుపునిండ తిని ఎరుగరు. మహా ప్రవక్త (స) వారు ఈ ప్రపంచం వీడి వెళ్ళేవరకు ఇదే పరిస్థితి ఉండేది (బుఖారి & ముస్లిం)

అప్పుడప్పుడు మహాప్రవక్త (స) వారికి తినడానికి ఏమీలేక ఆకలితోనే పడుకునేవారు.

ఇబ్నె అబ్బాస్ (రజి) వారు ఇలా తెలియజేశారు. మహాప్రవక్త (స) వారి ఇంటిలోని వారు వరుసగా ఎన్నో రాత్రులు తినటానికి ఇంటిలో ఏమిలేక పోవటం వలన ఆకలితోనే నిద్రపోయేవారు మహా ప్రవక్త (స) వారి ఇంటిలో ఎక్కువగా జొన్న రొట్టెలే వండుకునే వారు.

(తిర్మిజి 2 అబ్వ్వాబుజుహూద్, పేజి 40)

మహా ప్రవక్త (స) వారు తన వద్ద ఎంత ధనము, వస్తు సామాగ్రి ఉన్నా దాన్ని తన కోసం తన ఇంటి వారి కోసం ఏనాడూ దాచుకునేవారు కాదు.

ఉఖ్‌బా బిన్ హారిష్ (రజి) వారు ఇలా తెలిపారు. మహా ప్రవక్త (స) వారు అసర్ నమాజు చదవించారు. తరువాత వెంటనే తొందర తొందరగా ఇంటిలోకి వెళ్ళారు. కొంత సమయం తరువాత ఇంటిలో నుండి బయటకు వస్తుంటే నేనో లేక మరొకరో మహా ప్రవక్త (స) వారిని అంత కంగారుగా ఇంటిలోకి వెళ్ళడానికి గల కారణం అడిగాము అందుకు ఆయన ఇలా అన్నారు "ఓ బంగారపు ముక్క నా వద్దన ఉండిపోయింది. అది పేదలకు ఇవ్వవలసినది నా దగ్గర ఈ రాత్రి ఉండటం తగదు. అందుకే వెళ్ళి దాన్ని వారికి పంచిపెట్టి వచ్చాను అన్నారు. (బుఖారి)

అనస్ (రజి) వారు ఇలా వివరించారు. మహాప్రవక్త (స) వారిని ఇస్లాం పేరుతో ఎవరు ఏది అడిగినా కాదనే వారు కాదు. ఓ వ్యక్తి ముహమ్మద్ (స) వారి వద్దకు వచ్చి ఓ ప్రవక్త (స) (నేను ఇస్లాం ధర్మాన్ని స్వీకరించాను) నాకు ఏదైనా సహాయం చెయ్యండి! అని అడిగాడు అప్పుడు ఆయన రెండు కొండల మధ్యగల స్థలంనకు సరిపడు మేకల మందను

ఆ వ్యక్తికి బహూకరించారు. అతడు తన ఊరి వారి వద్దకు వెళ్ళి ఓనా ఊరి జనులారా! మీరూ ఇస్లాం ధర్మాన్ని స్వీకరించండి ముహమ్మద్ (స) ఇంతగా సహాయ పడుతున్నారు. మరల మనం దరిద్రుల మౌతామనే భయం లేకుండా చేస్తుంది. (ముస్లిం)

అనస్ (రజి) వారు ఇలా తెలిపారు. మహా ప్రవక్త (సల్లం) వారి జీవితంలో ఏనాడు టేబుల్‌పై భోజనం చెయ్యలేదు. మరియు పలుచటి చపాతిలు తిని ఎరుగరు. (బుఖారి)

అయిషా (రజి) వారు ఇలా వివరించారు. మహా ప్రక్త (సల్లం) వారు నా వద్దకు వచ్చినప్పుడు "తినడానికి ఏమైనా ఉందా? అని అడిగేవారు. నేను లేదు అని సమాధానం చెబితే "సరే నేను ఉపవాసం ఉన్నాను" అనేవారు. (తిర్మిజి)

కొన్ని హదీసులను బట్టి ఇలా కూడా తెలియవస్తుంది. మహా ప్రవక్త (స) వారికి వారి ఇంటి వారికి నెలల తరబడి తినడానికి అన్నం ఉండేది కాదు. అలాంటి సమయంలో కేవలం కర్జూరాలు మరియు నీటితోనే జీవనం సాగించేవారు. (సహీహ్)

మహా ప్రవక్త (స) వారు తనకు వడ్డించిన భోజనంలో ఎలాంటి లోపాలను ఎత్తిచూపేవారు కాదు. ఎటువంటి లోపాలు ఉన్నా వంట వండిన వారిని కించపరిచేవారు కాదు.

అబూహురైరా (రజి) వారు ఇలా తెలిపారు. మహా ప్రవక్త (స) వారు ఏనాడు భోజనంలో లోపాలు ఎంచేవారు కాదు. ఆయన ఇష్టపడితే తినేవారు లేదంటే తినేవారు కాదు. విడిచిపెట్టేవారు.

(బుఖారి & ముస్లిం)

## ఇతరులతో మెలిగేతీరు

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఇతరులను కించపరిచే విధంగా ఏనాడూ వ్యవహరించేవారు కాదు.

ఉత్‌బాబిన్ మాలిక్ (రజి) వారు ఇలా తెలియజేశారు. ఓసారి మహా ప్రవక్త (స) వారు నమాజు చదవించడానికై నిలుచుని మాలిక్ బిన్

దఖషీమ్ ఎక్కడ ఉన్నాడు అని ప్రశ్నించారు. అది విని ఆ వంచకుడు అల్లాహ్‌ను ఇష్టపడడు. దేవుని ప్రవక్త (స) ను ఇష్టపడడు అని అన్నారు. అంతట మహా ప్రవక్త (స) అలా అనవద్దు ఏమి నీకు తెలియదా అల్లాహ్ మెప్పు కొరకు లా ఇలాహ ఇల్లల్లాహ్ అని పలికాడో నిశ్చయంగా అల్లాహ్ అలాంటి వారిని నరకాగ్ని వారిపై నిషేధం చేస్తాడు. ఎవరైతే అల్లాహ్ మెప్పు పొందాలని ఆయన కరుణ పొందాలని ఆశిస్తారో వారు లా ఇలాహ ఇల్లల్లాహ్ అని పలకాలి. (బుఖారి & ముస్లిం)

అబుబకర్ (రజి) వారు ఇలా తెలియజేశారు ఒకసారి మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు మాతో ఇలా అన్నారు ఏమి మీకు అన్ని పాపాలకంటే పెద్దపాపాలు గురించి వివరించనా? తప్పకుండా మహా ప్రవక్త (స) మాకు తెలియజేయండి అన్నాము. అప్పుడు మహా ప్రవక్త (స) దేవునితోపాటు సాటి కల్పించుట మరియు తల్లిదండ్రుల మాటలను వినకపోవుట ఈ మాటలు చెప్పే సమయం ప్రవక్త (స) వారు గోడకు ఆనుకొని కూర్చుని ఉన్నారు. మరల ముందుకు కూర్చుని ఇలా అన్నారు. తప్పుడు అబద్ధపు సాక్షం చెప్పడం కూడా మహా పాపకార్యం ఇలా పలుమార్లు చెప్పారు. మరి మౌనంగా ఉండిపోయేవరకు ఇదే విషయాన్ని చెబుతూనే ఉన్నారు. (బుఖారి & ముస్లిం)

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఉమ్ముల్ ముమినీన్ ఆయిషా (రజి) వారిని ఎంతో ప్రేమతో చూసకున్నా ఆమె ఎవరి గురించి అయిన తప్పుగా మాట్లాడినా చాడిలు చెప్పిన వెంటనే మందలించే వారు ఆయిషా (రజి) వారు ఇలా తెలియజేశారు. నేను ప్రవక్త (స) వారితో సఫ్యా (రజి) వారి గురించి ఆవిడ ఇలా ఇలా ఉంటుంది. మరోక హదీసులో ఇలా వివరించబడింది. ఆయిషా (రజి) వారు సఫ్యా (రజి) వారి పొట్టిగా/లావుగా ఉండుట గురించి చెప్పగా మహా ప్రవక్త (స) వారు ఈ మాటలు విని ఓ ఆయిషా (రజి) నీవు ఇలాంటి మాటలను పలికావు. వీటిని సముద్రంలో కలిపినచో అందులో నీరు దహించి వేస్తుంది.

మహా ప్రవక్త (స) వారు సాటి మనిషి యొక్క గౌరవ మర్యాదలు కాపాడే వారికి స్వర్గ వాగ్దానాన్ని చేసియున్నారు. మహా ప్రవక్త (స) వారు

ఇలా అన్నారు. తన తోటి సోదరుని యొక్క గౌరవ మర్యాదలను కాపాడేవారికి అల్లాహ్ యొక్క ఖచ్చితమైన ధృడమైన వాగ్దానం ఏమిటంటే ఆ వ్యక్తిని నరకాగ్ని నుండి విముక్తి కలిగించడం. (అహ్మద్)

## ధ్యానం (జికిర్)

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు ప్రతీ క్షణం అల్లాహ్ ధ్యానంలోనే గడిపేవారు. ధ్యానంలో అల్లా స్తోత్రములు అల్లాకు కృతజ్ఞతలు తెలిపేవారు మరియు (అస్తగ్‌ఫార్) క్షమాపణలు కోరేవారు. అల్లాహుతఆలా ఆయన ముందటి మరియు తరువాతి పాపములను క్షమించిన తరువాత కూడా ప్రవక్త (స) వారు అల్లాహ్ చూపిన కరుణకు ప్రతిగా అల్లాను ధ్యానించేవారు.

ఆయిషా (రజి) వారు ఇలా తెలిపారు. మహాప్రవక్త ముహమ్మద్ (స) వారు ప్రతీక్షణం అల్లాను ధ్యానిస్తూనే ఉండేవారు. (ముస్లిం)

ఇబ్నె అబ్బాస్ (రజి) వారు ఇలా తెలియజేశారు. మహా ప్రవక్త (స) వారు ఒకసారి ఓ మజిలిలో వందమార్లు ఈ దు'ఆ' చదివారు. "రబ్బిగ్ ఫిర్‌లీ వతుబ్ అలయ్యా ఇన్నక అన్‌త తవ్వాబల్ గఫూర్." (అబుదావూద్)

అర్ధం : ఓ అల్లాహ్ నా పోషకుడా నన్ను క్షమించు మరియు నా క్షమాపణనను స్వీకరించు నిశ్చయముగా నీవు మన్నించువాడవు, కరుణించువాడవు.

అబుహురైరా (రజి) వారు ఇలా తెలిపారు. మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఇలా తెలియజేయగా విన్నాను. అల్లాహ్ సాక్షిగా నేను రోజుకి డబ్బై మార్లకంటే ఎక్కువగా అల్లాహ్‌తో క్షమాపణ మరియు మన్నింపు కోరుతూ వుంటాను. (బుఖారి)

ఉమ్ముల్ మూమీనీన్ ఉమ్మెసల్మా (రజి) వారు ఇలా వివరించారు. మహాప్రవక్త (స) వారు తరచు నా వద్ద ఈ దు"ఆ" చదివేవారు.

"యా ముఖల్లిబల్ ఖులూబి సబ్బిత్ ఖతాఈ అలా దీనిక"

అర్ధం : ఓ హృదయాలను మరల్చేవాడా నా హృదయాన్ని (ఇస్లాం) ధర్మంపై స్థిరంగా ఉంచు. (తిర్మిజి)

## ఇరుగుపొరుగువారితో

ముహమ్మద్ (స) కు ఇరుగుపొరుగున ఉండే అవకాశం పొందినవారు ఎంతో అదృష్టవంతులు. మహా ప్రవక్త (స) మనసులో ఇరుగుపొరుగు వారికి ఎంతో ప్రాముఖ్యత ఉండేది. ఇరుగుపొరుగు గురించి మహా ప్రవక్త (స) వారు చెబుతూ ఇలా అన్నారు. జిబ్రయిల్ (అలై) వారు తరచూ ఇరుగుపొరుగు వారితో మంచిగా మెలగాలని చెబుతూ ఉండేవారు ఆయన చెబుతున్న విధానం చూస్తే నాకు ఇరుగు పొరుగు వారిని కూడా ఆస్థికి వారసులను, చేస్తారేమో అనిపించేది. (బుఖారి & ముస్లిం)

మహా ప్రవక్త (స) వారు అబూజర్ (రజి) వారికి నీతి వాక్యాలు చెబుతూ ఇలా అన్నారు. ఓ అబూజర్ (రజి) నీవు ఇంటిలో మాంసం కూర వండేటప్పుడు ఇగురు కాస్త ఎక్కువగా చేసి పొరుగున ఉన్నవారిని కూడా దృష్టిలో ఉంచుకో (కాస్త వారికి కూడా పంపు).

మహా ప్రవక్త (స) వారు ఇరుగుపొరుగు వారిని ఇబ్బంది పెట్టడం చాలా తప్పు అని దానికి కఠిన శిక్ష ఉంటుందని చెప్పేవారు.

ప్రవక్త (స) వారు ఇలా వివరించారు. ఇరుగుపొరుగు వారిని ఇబ్బందులకు గురి చేయువాడు స్వర్గంలో ప్రవేశించడు. (ముస్లిం)

మరో హదీసు మహా ప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు. ఏ వ్యక్తి అయితే అల్లాహ్‌పై మరియు తీర్పుదినంపై విశ్వాసం ఉంచుతాడో అతడు ఇరుగుపొరుగు వారితో సఖ్యతగా మెలగాలి. (ముస్లిం)

## ఉన్నతమైన వ్యవహార శైలి

ఉమ్ముల్ ముమినీన్ ఆయిషా (రజి) ఇలా తెలియజేశారు. మహా ప్రవక్త (స) వారి వద్దకు ఏ వ్యక్తి గురించి అయిన తప్పుడు సమాచారం అందితే "ఆ వ్యక్తికి ఏమయ్యింది ఇలా ప్రవర్తిస్తున్నాడు అనేవారు కాదు. ఈవిధంగా అనేవారు "ప్రజలకు ఏమైంది? ఇటువంటి సంభాషణలు, పనులు చేస్తున్నారు?" (తిర్మిజి)

అనస్‌బిన్ మాలిక్ (రజి) వారు ఇలా వివరించారు. ఓ వ్యక్తి ముహమ్మద్ (సల్లం) వద్దకు వచ్చాడు. ఆ వ్యక్తిపై అహంకార లక్షణాలు కనిపించాయి. అది మహా ప్రవక్త (స) వారి నచ్చని పని అయిన ఆతడిని ఏమి అనలేదు. ఇలా చాలా అరుదుగా జరిగేది మహా ప్రవక్త (స) వారి ఎదుటే వారికి తెలియజేసేవారు. కాని ఆ రోజు ఆతనిని ఏమి అనలేదు. ఆ వ్యక్తి వెళ్ళిపోయిన తరువాత మమ్మల్ని ఉద్దేశించి మీరు ఆ వ్యక్తికి వివరించి ఉంటే బాగుండేది అన్నారు. (అబుదావూద్ / తిర్మిజి)

అబ్దుల్లాబిన్ మస్‌ఊద్ (రజి) వారు ఉల్లేఖించారు. మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు నరకాగ్ని నుండి దూరం చేయబడిన వ్యక్తి గురించి తెలుపనా? అతడు జనులకు దగ్గరగా ఉంటాడు, నెమ్మదస్తుడై ఉండేవాడు. నమ్రతతో మెలుగుతాడు మరియు అత్యుత్తమ సత్ప్రవర్తన కల్గినవాడు. (తిర్మిజి)

## బాధ్యతా నిర్వహణ

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు అనుక్షణం దేవుని యొక్క ధ్యానం చేస్తునప్పటికీ ఏనాడూ తన బాధ్యతలను మరచి ప్రవర్తించలేదు. ఇతర ముస్లిం సహచరులు అన్నింటిని వదలి దైవారాధనలో గడపాలనుకున్నా వారిని మందలించేవారు. మీరు ఇలా వ్యవహరిస్తే మీ భార్య పిల్లలను ఎవరు పట్టించుకుంటారు? అని ప్రశ్నించేవారు.

అనస్ (రజి) వారు ఇలా తెలిపారు. ఒకసారి ముగ్గురు వ్యక్తులు మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారి ఇంటికి వచ్చి ప్రవక్త (స) వారు చేసే ఆరాధనా వివరాలు అడిగి తెలుసుకుని తమ ఆరాధనలు వారితో సరితూగవని భావించిరి. ప్రవక్త (స) వారికి అయితే ముందు గడచినవి, రాబోవు పాపాలు క్షమించబడ్డాయి కదా. ఆయన ఎక్కడ మనము ఎక్కడ ఆయనతో మనకు పోలిక ఏమిటి అని వారిలో ఒకడు నేను ప్రతిరాత్రి రాత్రంతా నిద్రపోకుండా నమాజు చేస్తూ వుంటాను. రెండోవాడు నేను ప్రతిరోజు ఉపవాసములుంటాను. మూడోవాడు నేను స్త్రీలకు దూరంగా ఉంటాను. పెళ్ళి చేసుకోను అని పలికి ముగ్గురూ వెళ్ళిపోయారు. మహాప్రవక్త

(స) వారికి ఈ విషయం తెలిసింది. ప్రవక్త (స) వారితో మీరేనా ఇటువంటి నిర్ణయాలు తీసుకున్నది? అల్లాహ్ సాక్షిగా మీ అందరికంటే నేను అధిక బయభక్తులు కలవాడ్నే, అయినా నేను ఒక్కోరోజు ఉపవాసము ఉంటాను. ఒక్కోరోజు ఉపవాసము ఉండను. రాత్రిలో కొంతసేపు నమాజు చదువుతాను, కొంతసేపు నిద్రపోతాను మరియు భార్యలతో కూడా కలుస్తాను. ఏ వ్యక్తి అయితే నా ఈ పద్ధతులకు వ్యతిరేకంగా నడుస్తాడో ఆ వ్యక్తి మాలోని వాడు కాదు (ఇస్లాంలో లేనట్లే).

## సహనం

మహా ప్రవక్త ముహమ్మద్ (స) సహనశీలతకు ప్రతిరూపం ఆయన జీవన విధానమే ఇందుకు సాక్ష్యం.

ఆయిషా (రజి) వారు ఇలా తెలియజేశారు. మహా ప్రవక్త (స) వారు యుద్ధభూమిలో తప్ప మరెప్పుడు ఎవరిపైనా చెయ్యి చేసుకునేవారు కాదు. తన భార్యలపై ఏనాడూ చేయిచేసుకోలేదు. (ముస్లిం)

మహా ప్రవక్త (స) వారు దేవుని ఏకత్వాన్ని ప్రచారము చేయుచున్నప్పుడు ఎన్నో కష్టాలు, అపనిందలు, దెబ్బలు, ఈసడింపులు వెక్కిరింతలు ఇలా ఎన్నింటినో సహనంతో భరించారు. అయిననూ తను ఎప్పుడూ వెనకంజ వేయలేదు. సుహైల్ బిన్ సయీద్ (రజి) వారు మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారి గురించి ఇలా వివరించారు. నాకు చాలా బాగా గుర్తుంది ఆరోజు (ఉహద్) మహా ప్రవక్త (స) వారి శరీరానికి తీవ్రమైన గాయాలు అయినాయి. రక్తం కారసాగింది. మహాప్రవక్త (సల్లం) వారి కుమార్తె అయిన ఫాతిమా (రజి) వారు నీళ్ళతో గాయాలను కడగసాగారు. అలి (రజి) వారు డాలుతో నీళ్ళు పోస్తున్నారు. ఎంత నీళ్ళతో కడిగినా గాయాల వెంట రక్తం కారడం ఆగలేదు. సరికదా మరి ఎక్కువ రక్తం కారసాగింది. అంతట ఫాతిమా (రజి) వారు చాపను చించి దాన్ని కాల్చి బూడిదను గాయంపై వేశారు. అంతట రక్తం కారడం ఆగిపోయింది. ఆరోజు ప్రవక్త (స) వారికి పన్ను ఊడిపోయింది. ముఖంపై కూడా గాయాలు అయ్యాయి. (బుఖారి)

అబ్బాస్ బిన్ అబ్దుల్ ముతలిబ్ (రజి) హునైన్ యుద్ధభూమిలో జరిగిన సంఘటన గురించి వివరిస్తూ ఇలా అన్నారు. ఆరోజు ముస్లింల సైన్యం యుద్ధభూమి నుండి పరుగులు తీయసాగిరి. ఆ సమయంలో మహా ప్రవక్త (స) తన కచ్చర్ (గాడిద కంటే పెద్దది గుఱ్ఱం కంటే చిన్నదిగా ఉంటుంది) పై శత్రువువైపు చొచ్చుకొని పోసాగారు. నేను కచ్చర్ యొక్క కళ్ళాన్ని పట్టి వెనక్కులాగ సాగాను. అటు ప్రమాదమని భావించి అయినను ప్రవక్త (స) వారు నేను దేవుని ప్రవక్తను ఇది అసత్యం కాదు. నేను అబ్దుల్ ముతల్లిబ్ యొక్క కుమారుడ్ని అంటూ ముందుకు సాగిపోయారు. (ముస్లిం)

మహా ప్రవక్త (స) వారి వీరత్వం మరియు ఆయన గారి ధైర్య సాహసాల గురించి సహచరులు ఏమంటున్నారంటే

ఆలీబిన్ అబీతాలిబ్ (రజి) మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారి గురించి తెలియజేస్తూ ఇలా అన్నారు. రణరంగంలో రెండు సైన్యాల మధ్య యుద్ధం తీవ్రరూపం దాల్చినప్పుడు మేము మహా ప్రవక్త (సల్లం) ను రక్షించుటలో నిమఘ్నమయ్యేవారము ఎందుకంటే అలాంటి సమయం ప్రవక్త (స) వారు మా అందరికంటే శత్రువులకు దగ్గరగా ఉండేవారు. (ముస్లిం)

మహా ప్రవక్త (స) వారు ఇలా వివరించారు. నిశ్చయముగా నాకంటే ఎక్కువగా ఎవ్వరిని అల్లాహ్ గురించి భయపెట్టబడలేదు. ఈ విషయంలో నా కంటే ఎక్కువ కష్టాలను అనుభవించలేదు. ఒక్కోసారి మా పరిస్థితి ఇలా ఉండేది నాకు బిలాల్ (రజి) వారికి ఆకలి తీర్చుకోవడానికి చిన్న రొట్టె ముక్క లభించినా బిలాల్ (రజి) దాన్ని నాకోసం భద్రంగా దాచి తెచ్చేవారు. (అహ్మద్)

ఆయిషా (రజి) వారు ఇలా తెలిపారు. మహాప్రవక్త ముహమ్మద్ (స) వారు తన తదనంతరం ఒక్క దీనార్ కాని దిర్హం కాని మేకను కాని ఒంటెను కాని ఎలాంటి ఆస్తిని గాని తన తదనంతరం వారసుల కొరకు గా చెప్పలేదు. (ఇంటివారిని గాని, బంధువులను గాని వారసులుగా ప్రకటించలేదు) (ముస్లిం)

## మహా ప్రవక్త (స) వారు చదివే కొన్ని దు"ఆ"లు.

దు"ఆ" ఆరాధనలలో అన్నింటికంటే గొప్పది దు"ఆ" అల్లాహ్‌ను తప్ప ఇతరులను వేడుకోకూడదు. దు"ఆ" గురించి మహా ప్రవక్త ముహమ్మద్ (స) ఇలా అన్నారు.

అద్దు"ఆ" ఉ మగ్జుల్ ఇబాదః (తిర్మిజి)

అర్థం : దు"ఆ" ఆరాధన యొక్క సారాంశం.

మహా ప్రవక్త (స) వారు ఎక్కువగా దు"ఆ" చేస్తూ ఉండేవారు.

మహాప్రవక్త (స) వారు దు"ఆ" కొరకు తక్కువ పదాలలో ఎక్కువ అర్థాన్నిచ్చే పదాలను వాడేవారు.

అర్థం : ఓ అల్లాహ్ నేను ధర్మ మార్గంపై నడిచేలా చేయి నీవే తీర్పు దినాన సంరక్షుడవు మరియు నా ఇహలోక జీవితమును సవరించు ఇందులోనే నా జీవితము జీవనోపాధి ఉన్నది మరియు నా తీర్పు దినాన్ని సరిచేయి అందులోనే సమస్తము ఉంది. నా కోసం జీవితం యొక్క ప్రతి క్షణము ఉపయోగకరముగా చేయి నా మరణమును ప్రతి దుష్ట కార్యము నుండి రక్షణ కల్పించు (ముస్లిం)

**మరొక దు"ఆ"**

ఓ అల్లాహ్ నీవే అదృశ్యమైన వాటిని బహిరంగమైన వాటిని ఎరిగిన వాడవు, భూమి ఆకాశాలను సృష్టించినవాడవూ సమస్తాన్ని పోషించినవాడవు వాటన్నింటికి నీవే అధిపతివి నేను సాక్ష్యం ఇస్తున్నాను. నీవు తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. నా ఆత్మ యొక్క చెడుల నుండి షైతాను ప్రేరేపిత చెడుల నుండి నీ రక్షణ కోరుచున్నాను. నేను నీ రక్షణ కోరుచున్నాను. నేను చేసిన చెడుకు నా ఆత్మను దోషిగా నిలదీయ కుండా నా వల్ల ఏ ముస్లింనకు కష్టం కలిగించకు. (అబుదావూద్)

**మరొక దు"ఆ"**

ఓ అల్లాహ్ అధర్మమైన వస్తువుల జోలికిపోకుండా నీవు ధర్మ సమ్మతం చేసిన వస్తువులతో తృప్తి కలిగించు. నీ కరుణా కటాక్షాలతో

ఇతరులపై ఆధారపడకుండా చేయు.

మహాప్రవక్త (స) వారు చేయు మరొక దు"ఆ" ఓ అల్లాహ్ నన్ను క్షమించు నాపై కరుణ చూపు నన్ను నీ ప్రియమైన దాసులతో చేర్చు. (ముత్తఫీఖ్ అలై)

మహా ప్రవక్త (స) వారు కష్టాలలో, సుఖాలలో దు"ఆ" చేసేవారు. బదర్ యుద్ధ సమయంలో ముస్లింలకు సహాయంచేయమని విజయాన్ని ప్రసాదించమని మరియు అవిశ్వాసులకు ఓటమి పాలు చేయమని దు"ఆ" చేశారు. ఆ సయమంలో ఆయన కప్పుకున్న దుప్పటి భుజాలపై నుండి జారి క్రిందపడిపోయినా సరే దు"ఆ" ఆపలేదు.

## చివరి పలుకులు

మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లం) వారి హదీసుల ద్వారా ఆయన జీవన విధానము ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నాము. వాటిని మన జీవితంలో ఆచరణాత్మకంగా మలుచుకుంటే మన జీవితం సార్ధకం అవుతుంది.

- మహా ప్రవక్త (స) వారి బోధనలు, ఆచరణలపై విశ్వాసం ఉంచాలి.
- మహా ప్రవక్త (స) వారు హెచ్చరించిన సమస్త విషయాలను విశ్వసించాలి.
- మహా ప్రవక్త (స) వారిని అనుసరించాలి. ఆయనను వ్యతిరేకించడం నుండి దూరం అవ్వాలి.
- మహా ప్రవక్త (స) వారి మన న్యాయాధికారిగా విశ్వసించాలి. ఆయన చెప్పిన తీర్పునకు సిరసా వహించాలి.
- మహా ప్రవక్త (స) వారి స్థానంలో హెచ్చుతగ్గులు చేయరాదు.
- మహా ప్రవక్త (స) వారిని ఆదర్శంగా తీసుకొని ఆయన విధానాలను అనుసరించాలి.

- మహా ప్రవక్త (స) వారిని, తన సంతానం కంటే, తల్లిదండ్రుల కంటే, తన సంపదకంటే సమస్త జనులకంటే ఆప్తునిగా ప్రేమించాలి.
- మహా ప్రవక్త (స) వారిని గౌరవించాలి, అభిమానించాలి. ఆయన తెచ్చిన ధర్మానికి సహకరించాలి.
- మహా ప్రవక్త (స) వారి సున్నత్‌లను జనులకు పరిచయం చెయ్యాలి. దానికి జీవం పోయాలి.
- మహా ప్రవక్త (స) వారి సహచరులను అభిమానించాలి. వారితో రాజీపడాలి. వారి జీవిత చరిత్రను చదవాలి.
- మహా ప్రవక్త (స) పై దరూద్ పంపడం కూడా ఆయనపై అభిమానం చూపడమే.

మహా ప్రవక్త (సల్లం) వారిపై అల్లాహ్ దరూద్ పంపుతున్నాడని అల్లాహ్ ఖుర్‌ఆన్‌లో తెలియజేసాడు.

నిశ్చయంగా అల్లాహ్ ఆయన దూతలు, కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి సలాములు పంపుతూ ఉండండి.
(ఖుర్‌ఆన్ 33వ సూర ఎహ్‌జాబ్ 56వ వాక్యం)

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఇలా వివరించారు. మీ యొక్క రోజులలో ఉత్తమమైన దినం జుమా (శుక్రవారం) రోజు ఇదే రోజు ఆదం (అలై) వారు సృష్టించబడ్డారు. ఇదే రోజు సూర్ ఉదబడుతుంది. ఇదే రోజు మానవులు మూర్చపోతారు కాబట్టి మీరు ఈరోజు నాపై ఎక్కువగా దరూద్ చదవండి. దానిని నావరకు చేర్చబడుతుంది. అంతట ఓ వ్యక్తి ఇలా అడిగాడు ఓ మహా ప్రవక్తా! మీ మరణాంతరం మేము పంపిన సలాం మీ వరకు ఎలా చేర్చబడుతుంది. అంతట ప్రవక్త (సల్లం) వారు ఇలా వివరించారు. అల్లాహ్ భూమికి ప్రవక్తల దేహాలను తనలో కలుపుకోవడానికి నిషిద్ధం చేసాడు. (అబుదావూద్)

ఈ హదీసుని అల్‌బాని (రవా) వారు సహి హదీసుగా ధృవీకరించారు.

## జమియత్ షుబ్బాన్ అహాలేహదీస్, విశాఖపట్నంవారు ముద్రించిన పుస్తకములు

| | | | రూ॥లు |
|---|---|---|---|
| 1. | దేవునితో సాటి కల్పించుట మహాపాపం (తెలుగు) | ....... | 12 |
| 2. | Prophet Muhammed (S.A.W.S's) Namaz (Eng.) | ...... | 10 |
| 3. | ప్రవక్త (స.అ.స.) వారి నమాజ్ పద్ధతి (తెలుగు) | ...... | 10 |
| 4. | విశ్వప్రవక్తల దు"ఆ"లు (తెలుగు) | ...... | 10 |
| 5. | నమాజెనబవి (స.అ.స.) (తెలుగు లిపి-ఉర్దూ) | ...... | 10 |
| 6. | ఇస్లాంపై ముస్లిమేతరుల కొన్ని ప్రశ్నలకు జవాబులు | ...... | 12 |
| 7. | నమాజె నబవి (స.అ.స.) (హిందీ) | ...... | 10 |
| 8. | Universal Prophets Prayers (Eng.) | ...... | 10 |
| 9. | ప్రవక్త మొహమ్మద్ (స.అ.స.) బాట స్వర్గానికి బాట (తెలుగు) | ...... | 15 |
| 10. | ఖుర్ఆన్ మరియు సైన్స్ | ...... | 35 |
| 11. | ముస్లిం జీవనసరళి | ...... | 16 |
| 12. | ఇస్లాం ప్రియ బోధనలు | ...... | 12 |
| 13. | స్వరం - స్వర్గవాసులు (తెలుగు) | ...... | 15 |
| 14. | Association of Partners to Allah is Greatest Sin | ...... | |
| 15. | ఇస్లామియా నెలలు ఆచారాలు, దురాచారాలు | ...... | |
| 16. | సనాతన ధర్మం ఇస్లాం మాత్రమే | ...... | |
| 17. | క్రైస్తవులకు అల్లాహ్‌వైపు ఆహ్వానము | ...... | |

***Please Contact for Books :***

**MOHAMMADIA ISLAMIC GUIDANCE CENTRE**
Khan Colony, Tandoor, Ranga Reddy District, AP
✆ **9848798517, 9985566477**

**TAUHEED BOOK CENTRE**
Opp. Royal Function Hall, Proddatur, Kadapa District. AP
✆ **9849376939**

**Rs. 16/-** (రంజాన్ హిజిరి 1430) 3000 కాపీలు (2009)

JAMIATH SHUBBAN AHL-E-HADEES